Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 304 విశాఖపట్నం, 22 సెప్టెంబరు 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## జగన్‌కు ప్రజల మనోభావాలతో పని లేదు



**అమరావతి:** దేవాలయాల పవిత్ర, భక్తుల సెంటిమెంట్ ను కాపాడేందుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి మతానికి కొన్ని సాంప్ర దాయాలు, కట్టుబాట్లు ఉంటాయని ప్రభుత్వం వాటి కాపాడాల్సిన అవసరం ఉంటుందని సిఎం అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో సందర్శకుల నుంచి వినతులు తీసుకునేందుకు వెళ్లిన ముఖ్యమంత్రి అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులతో కొద్ది సేపు ముచ్చటించారు. తిరుమల శ్రీవారి లడ్డూ వ్యవహారంపై తన అభిప్రా యాలు, తీసుకునే చర్యలు వివరిం చారు. సిఎం చంద్రబాబు మాట్లా డుతూ "గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో అనేక అపచారాలు జరిగాయి. రామతీర్థంలో రాములవారి విగ్రహ తల తొలిగిస్తే దిక్కులేదు. కనీసం చర్యలు తీసుకోలేదు. ఇలా ఒక్కటని కాదు...నాటి ప్రభుత్వం చెయ్యని తప్పులేదు. నాడు ప్రజల సెంటిమెంట్ తో ఆడుకున్నారు. ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వలేదు. పోలవరం, అమరావతి నాశనం చేసి ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి చేసి తప్పుడు ప్రచారం చేశారు. బాబాయి హత్య విషయంలో ఎలా బుకా యించారో నేడు ప్రకాశం బ్యారేజ్ కు బోట్ల విషయంలోనూ అలాగే మాట్లా డుతున్నారు. వైసీపీ నాయకులు నేరాలు చేసి....ఎదురుదాడి, బుకా యింపు, ఫేక్ ప్రచారం అనే సిద్ధాం తంతో పనిచేస్తున్నారు తప్ప...బాధ్యత అనేది లేదు. అందుకే వీళ్లను కొలంబియా నేరస్తుడు, మాఫియా డాన్ పాబ్లో ఎస్కోబార్ తో పోల్చాను?" అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

"తిరుమల శ్రీవారి ప్రసాదం విషయంలో ఎన్.డి.డి.బి రిపోర్ట్ ఇస్తే దానిపై సమాధానం చెప్పకుండా బుకాయించేవాళ్లను ఏమనాలి? రూ.320 కిలో ఆవు నెయ్యి ఎలా వస్తుంది? శ్రీవారికి

(మిగతా 2లో)

## జమ్మూకశ్మీర్‌లో హింసపై అమిత్‌షా ఆరోపణలు



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని మెంధా ర్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. జమ్మూలో మూడు కుటుంబాల (గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కు టుంబం) హింసను ప్రేరేపించాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాబట్టి ఆ మూడు పార్టీల( కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ ఎన్నికలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నోఏళ్లుగా జమ్మూలో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నరేంద్ర మోదీ నేతృత్వం లోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు.

"1990ల్లో ఇక్కడి సోదరులు ధైర్యసాహసాలతో బుల్లెట్లను ఎదుర్కొ న్నారు. 1947 నుంచి పాకిస్థాన్‌తో జరు గుతున్న ప్రతీ యుద్ధంలో సైనికులు జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్నారు" అని అమిత్‌షా సైనికుల త్యాగాలను కీర్తించారు.

కేంద్రప్రభుత్వం ఇప్పుడు కశ్మీర్ యువత చేతుల నుంచి తుపాకులు, రాళ్లను తీసేసి, పెన్నులు, ల్యాప్ టాప్‌లు పట్టుకునేలా చేస్తోందని ప్రశం సించారు. త్వరలో ఉగ్రవాదాన్ని సమూ లంగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో మరిన్ని బంకర్లను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. "గతంలో ఇక్కడి పాల కులు పాకిస్థాన్‌ను చూసి భయ పడేవారు. కానీ ఇప్పుడు మోదీని చూసి పాకిస్థాన్ భయపడుతోంది. భారత్ పైకి వస్తే ప్రధాని తగిన సమాధానం ఇస్తారని వారికి తెలుసు. అందుకే దేశ సరిహద్దుల్లో కాల్పులు తగ్గుముఖం పట్టాయి" అని షా అన్నారు.

జమ్మూకశ్మీర్‌లో

(మిగతా 2లో)

## జగన్.. నెయ్యి కల్తీపై చర్చకు సిద్ధమా..?: హెూం మంత్రి అనిత




తిరుమల: అన్ని వ్యవస్థల్లాగే తిరుమల లడ్డూను కూడా జగన్ కల్తీ చేశారని ఏపీ హెూం మంత్రి అనిత మండిపడ్డారు. దైవంతో పెట్టుకున్నందుకే వైకాపాకి 11 సీట్లు వచ్చాయని ఎద్దేవా చేశారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. చేసిన అపరాధానికి పశ్చాత్తాప పడకుండా బుకాయిస్తారా?అని దుయ్యబట్టారు.

ఇలాగే ప్రవర్తిస్తే జగన్ పులివెందులలోనూ ఓడిపోతారని, దమ్ముంటే వంద రోజుల పాలనపై లేదా తిరుమల లడ్డూ నెయ్యి కల్తీపైన చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు." నెయ్యి కల్తీపై చంద్రబాబుతో శ్రీవేంకటేశ్వర స్వామే మా ట్లాడించారు. తిరుమల శ్రీవారిని రాజకీయాల్లోకి లాగడం దుర్మార్గం. మంత్రిగా రోజా తిరుమల వీఐపీ దర్శన టికెట్లు అమ్ముకోలేదా? తిరుమ లలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్య లు తీసుకుంటాం" అని అనిత స్పష్టం చేశారు.

## ఉన్నత విద్యామండలి సదస్సులో ఏయూ వీసీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్‌లో రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు మరింత మెరుగైన ప్రగతి సాధించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హెచ్ఆర్‌డి మంత్రి నారా లోకేష్‌లు ఆకాంక్షిస్తున్నారని రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్ (ఇంచార్జ్) ఆచార్య కె.రామ్మోహన రావు అన్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల మెరుగుపరచుకోవడంపై శనివారం ఉదయం వర్చువల్ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య రామ్మోహన రావు మాట్లా డుతూ ఈ సంవత్సరం ఏయూ మెరు గైన స్థానాన్ని సాధించిందన్నారు. రాష్ట్రం లో ఏయూ ప్రతీ సంవత్సరం మెరుగైన ర్యాంకులను సాధిస్తోందన్నారు.

రానున్న మూడు సంవత్సరాల కాలంలో

(మిగతా 2లో)




## పెట్టుబడిదారులతో చర్చించేందుకు ప్రత్యేక బృందం : లోకేష్




**విజయవాడ:** పెట్టుబడుదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా ప్రభుత్వంతో చర్చించేందుకు కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. విజయవాడలోని తాజ్ వివాంత హెూ టల్‌లో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన సదరన్ రీజనల్ కౌన్సిల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలు ఎదు ర్కొన్న ఇబ్బందులు, రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి వారు ఏం ఆశి స్తున్నారో ఈ సదస్సులో చర్చించడం జరిగిందని వెల్లడించారు. ఇందుకోసం కన్సల్టేటివ్ ఫోరం ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

పెట్టుబడుదారులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా ప్రభుత్వం తోనే చర్చించవచ్చని అన్నారు.. కన్స ల్టేటివ్ ఫోరం ఏర్పాటుపై వారం రోజు ల్లో జీవో ఇస్తామని తెలిపారు. ప్రభు త్వాలు మారవచ్చుకానీ గవర్నెన్స్ అనేది శాశ్వతంగా ఉండాలని, ఒక ప్రభుత్వం తీసుకున్న పాలసీ నిర్ణయాలు, ఒప్పం దాలను వేరే ప్రభుత్వం మార్చడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు.

ఇక, రాష్ట్రాభివృద్ధిలో సీఐఐ కీలక పాత్ర పోషించాలని ఈ సమావేశంలో మంత్రి

(మిగతా 2లో)

## దిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆతిశీ



దిల్లీ: దిల్లీకి నూతన ముఖ్యమంత్రి వచ్చారు. సీఎంగా ఆతిశీ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం రాజ్ నివాస్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హాజరయ్యారు.

మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్.. సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తదుపరి ముఖ్యమంత్రిగా ఆతిశీ పేరును ప్రతిపాదించగా.. ఆప్ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా అంగీకరించడంతో.. తాజాగా ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు వారంతా కేజ్రీవాల్‌ను కలిశారు.

దిల్లీ ప్రజలు తనకు నిజాయతీపరుడని సర్టిఫికెట్ ఇచ్చే వరకు ఆ పదవిని చేపట్టబోనని ప్రతినబూనిన కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేయడంతో.. ప్రస్తుతం కార్యక్రమం నిరాడంబరంగా జరిగింది. షీలా దీక్షిత్, సుష్మా స్వరాజ్ తర్వాత దిల్లీ సీఎం పదవి చేపట్టిన మూడో మహిళగా ఘనత సాధించిన ఆతిశీ.. అతి పిన్న వయస్కురాలైన ముఖ్యమంత్రి కావడం మరో విశేషం.

దిల్లీలో పుట్టి పెరిగిన ఆతిశీ మార్లేనా సింగ్‌ది ఉన్నత విద్యావంతుల కుటుంబం. 2013లో

(మిగతా 2లో)

## కమనీయంగా శ్రీనివాస కళ్యాణం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తోట గరువు శ్రీ ఎర్ని దుర్గమాంబ ఆలయ ప్రాంగణం దైవ నామ స్మరణతో మారుమోగింది. చండీ సహిత సుదర్శన యాగం నాలుగో రోజు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. పుట్టమన్నుతో తయారుచేసిన లింగాలకు భక్తులు అభిషేకం చేశారు. అంతకుముందు గో పూజ నిర్వహించారు. పూజ్య గురువులు అంపోలు రుద్రకోటేశ్వర శర్మ యాగాన్ని సందర్శించారు. భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. సాయంత్రం అత్యంత వైభవంగా శ్రీనివాస కళ్యాణం నిర్వహించారు.

## శివపద సంగీత యజ్ఞంతో పులకించిన కళాభారతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ రసజ్ఞుల ఏకైక కళావేదిక విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి వారి కళాభారతి ఆడిటోరియం మూడురోజుల పాటు హృదయానికి హత్తుకునే శివపదాల సంగీత ధ్వనులతో, వికసించిన కమలం లాంటి రచయిత మరియు ప్రఖ్యాత ఆధ్యాత్మిక వాచస్పతి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారి వ్యాఖ్యానంతో పూర్తిగా శివలీలామృతాన్ని గ్రోలింది. ఋషిపీఠం విశాఖపట్నం సత్సంగం శాఖ ప్రధాన నిర్వాహకులు కందాళ అరుణగాయత్రి, వేంకట సత్యశ్యామ్‌ల సంకల్పంతో కళాభారతి యాజమాన్యం సహృదయ సహకారంతో వాగ్దేవీ వరపుత్ర షణ్ముఖ శర్మ అపురూప వ్యాఖ్యానంతో శివపదం సంగీత కార్యక్రమం మూడురోజుల పాటు జరిగి శనివారంతో పూర్తయింది.

శివుని మదిలో తలచి ఆయననే ధ్యానిస్తూ మమేకం అయ్యేందుకు ప్రయత్నిస్తూ పొందిన అనుభూతిని పద్యాల రూపంలో లిఖించిన బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ శివపదం పేరుతో ఒక పద్యమాలను సృష్టించారు. అట్టి శివపదాలను గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, మరో సంగీతావధాని నల్లాన్ చక్రవర్తుల వారిచే స్వరపరచబడి వివిధ సంగీత విద్వాంసులచే గానామృతంగా మలచబడి కిక్కిరిసిన కళాభారతి ప్రాంగణంలో ప్రేక్షకులకు అద్భుత ఆధ్యాత్మిక అనుభూతి కలిగించింది.

శివుని ప్రత్యక్షంగా చూడగలిగే అనుభూతి ఈ పద్యాల ద్వారా సామవేదం వారు ప్రస్ఫుటీకరించారు. ఒక్కొక్క పద్యంలోను వెలువడిన రాగం, వినబడిన భాష వారి తాదాత్మ్యతను ప్రతిబింబించింది. ప్రతీ పద్యానికి ముందు వారు చేసిన వ్యాఖ్యానం వారిలోని అనిర్వచనీయమైన అనుభూతిని ప్రదర్శిస్తుండగా గానామృతాన్ని ప్రేక్షకులు దాహార్తితో స్వీకరించారు.

మూడురోజుల పాటు భక్తి ప్రపత్తులతో కొనసాగిన ఈ కార్యక్రమానికి కొసమెరుపుగా శనివారం సాయంత్రం కళాభారతి ప్రాంగణంలో సుమారు నాలుగడుగుల మంచుతో చేసిన శివలింగాన్ని ఏర్పాటు చేశారు. భక్తులంతా హిమవత్ శివలింగాన్ని దర్శించుకొని ప్రాంగణంలో ప్రవేశించారు. ఎటువంటి ఉపన్యాసాలు, ఇతరుల ప్రమేయాలు లేకుండా కేవలం శివపద సంగీత యజ్ఞం మాత్రమే నిర్వహించడం షణ్ముఖ శర్మగారి ప్రత్యేకతగా అందరూ అభినందించారు. కార్యక్రమ ముగింపు కూడా ఎంతో హృద్యంగా జరిగింది. ఎక్కిరాల అనంత కృష్ణమాచార్యులు ఆశీర్వపూర్వక అభినందనలతో షణ్ముఖ శర్మ దంపతులకు ఘన సత్కారం జరిగింది. అష్టలక్ష్మి దేవాలయం పురోహితులు, కనకమహాలక్ష్మి దేవస్థానం పురోహితులు, తిరుపతి దేవస్థానం వేంకటేశ్వరస్వామి దేవాలయం పురోహితులు, శంకరమఠం వేదపండితులు, స్వామివారి మరియు అమ్మవారి శేష వస్త్రాలతో, శాలువలతో, మాలలతో షణ్ముఖ శర్మ గారి దంపతులను ఆశీర్వదించారు. ఋషిపీఠం విశాఖపట్నం సత్సంగం శాఖ సభ్యులంతా ఒక్కొక్కరుగా షణ్ముఖ శర్మ దంపతులను కృతజ్ఞతాభివందనాలతో శ్లాఘించారు.

పేరాల హరిప్రియ సభా సంచాలనం గావించగా చివరిరోజు దేవులపల్లి గోపికిషోర్ బృందం పద్యాల ఆలపించగా బూదరాయవలస కామేశ్వరరావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

## (మొదటి పేజీ తరువాయిలు)

### జగన్‌కు ప్రజల మనోభావాలతో పని లేదు

నైవేద్యంగా పెట్టే లడ్డూ తయారీలో రివర్స్ టెండర్లు ఏంటి? పరమ పవిత్ర పుణ్యక్షేత్రం దగ్గర తీసుకునే నిర్ణయాల్లో ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి కదా! తప్పు చేసింది కాక.....ఇది డైవర్షన్ పాలిటిక్స్ అని సిగ్గు లేకుండా ఎలా చెపుతారు? ప్రభుత్వం మారిన వెంటనే తిరుమల ప్రక్షాళన చేయాలని కొత్త ఈవోకు చెప్పాను. ఆయన అనేక చర్యలు తీసుకున్నారు. లడ్డూ నాణ్యత పెంచారు. పలు కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టారు. లడ్డూ నాణ్యత కోసం నందిని నుంచి మళ్ళీ నెయ్యి కొనుగోలు చేశారు...ఆయన ప్రక్షాళన చేశారు...కానీ ఇవన్నీ రోజూ బయటకు వచ్చి చెప్పలేదు. పని చేసుకుంటూ పోయాడు. ఇప్పుడు ఆ ఏడుకొండల వాడే నాతో లడ్డూ వ్యవహారంపై మాట్లాడించాడేమో! ఆ దేవుడు నా నోటినుంచి నిజాలు చెప్పించాడేమో.....మనం నిమిత్తమాత్రులం.....దేవుడే అన్నీ చేయిస్తాడు. ఇదే అంతే అనుకుంటున్నా" అని ముఖ్యమంత్రి వివరించారు.

"టీటీడీ విషయంలో తదుపరి ఏం చెయ్యాలి.....ఎలా చెయ్యాలి అనేది చర్చిస్తున్నాం. జీయర్లు, కంచి పీఠాధిపతులు, సనాతన ధర్మ పండితులతో చర్చించి సంప్రోక్షణ ఎలా ఉండాలో నిర్ణయిస్తాం. ఇప్పటికే ఆ దిశగా ఆలోచనలు చేస్తున్నాం. సుబ్బారెడ్డికి వాళ్లు ఎలా సర్టిఫికెట్ ఇస్తారు? తిరుమలలో ఏం సంప్రదాయాలను వీళ్లు పాటించారు.? తిరుమల సెట్ ఇంట్లో వేసుకున్నవాడిని ఏమనాలి? కేరళ గురువాయూర్ టెంపుల్ లో దర్శనానికి చొక్కా విప్పి వెళ్లాలి.....అది సాంప్రదాయం. అందరూ పాటించాలి. ప్రతి మతానికి కొన్ని ఆచారాలు, సాంప్రదాయాలు ఉన్నాయి..వాటిని ప్రతి ఒక్కరు గౌరవించాలి. శ్రీవారి లడ్డు కంటే బాగా చేయాలని చాలా మంది ప్రయత్నం చేశారు..కానీ సాధ్యం కాలేదు. వందల ఏళ్లుగా శ్రీవారి లడ్డూ అక్కడ తయారవుతోంది. ఆయోధ్యలో కూడా తిరుమల లాంటి లడ్డు తయారు చేయాలని చూశారు. ఇక్కడ నుంచి కార్మికులను తీసుకువెళ్లారు. కానీ సాధ్యం కాలేదు. ఈ విషయం నాకు అక్కడి వారే చెప్పారు. అంత మహత్యం ఉన్న ప్రసాదం అది. గతంలో వైఎస్ ఏడు కొండలు కాదు రెండు కొండలు అన్నాడు.....అప్పుడు వ్యతిరేకించాం..పోరాడాం. అమరావతితో రూ.250 కోట్లతో శ్రీవారి టెంపుల్ కడదాం అనుకుంటే దాన్ని కుదించారు. వీళ్లు మళ్లీ ఇప్పుడు పెద్దపెద్ద మాటలు చెపుతున్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ప్రసాదాల నాణ్యాతా పరీక్షలు, అవసరమైన సంప్రోక్షణ కార్యక్రమాలు చేపడతాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. విజయవాడ సహా పలు ప్రాంతాల్లో వరద బాధితులకు వేగంగా సాయం అందేలా చూస్తున్నామని మానవీయ కోణంలో సాయం అందిస్తున్నామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

### జమ్మూకశ్మీర్‌లో హింసపై అమిత్‌షా ఆరోపణలు

ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ నిర్వహించగా.. రెండో దశ సెప్టెంబరు 25న, చివరిదశ అక్టోబర్ 1న జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న వెల్లడిస్తారు.

జమ్మూకశ్మీర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ తొలివిడత ఎన్నికల్లో భారీగా ఓటింగ్ శాతం నమోదవడంపై హర్షం వ్యక్తంచేశారు. "ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువమంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలి" అని మోదీ పిలుపునిచ్చారు.

### ఉన్నత విద్యామండలి సదస్సులో ఏయూ వీసీ

రాష్ట్రంలోని రెండు విశ్వవిద్యాలయాలు టాప్ 10లో, మరొక 10 వర్సిటీలు టాప్ 100 చేరడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. దీనికోసం ప్రత్యేకమైన టాస్క్‌ఫోర్స్‌ను ప్రతీ వర్సిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. విజన్ ప్లాన్ సిద్ధం చేసుకుని, నిపుణుల సూచనలు స్వీకరిస్తూ సమాయత్తం కావాలని సూచించారు. సదస్సులో ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు, ఐక్యూఏసి సమన్వయకర్త ఆచార్య జి.గిరిజా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### పెట్టుబడిదారులతో చర్చించేందుకు ప్రత్యేక బృందం : లోకేష్

నారా లోకేశ్ కోరారు. విశాఖను ఐటీ హబ్ గా రూపొందించడంతో పాటు డేటా సెంటర్, ఏఐ యూనివర్సిటీని నెలకొల్పుతామన్నారు. ఆయా జిల్లాల్లో ఉన్న వనరుల ఆధారంగా పరిశ్రమలను ఏర్పాటు చేస్తామన్నారు.

నూతన ఆలోచనలతో ముందుకు వెళుతున్నామని, ఉద్యోగాల కల్పనే ఏకైక అజెండా అని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు గల విస్తృత అవకాశాలను భారత పరిశ్రమల సమాఖ్య ప్రతినిధులకు వివరించామని తెలిపారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామన్నారు.

గతంలో ఏపీలో పెట్టుబడులు పెట్టిన వారికి రావాల్సిన రాయితీలు, వారితో పెట్టుబడులు పెట్టించేందుకు ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డులో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వారికి హామీ ఇచ్చామని తెలిపారు. గతంలో టీడీపీ హయాంలో ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డు ఉండేదని, సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ఉండేదని వెల్లడించారు.

గత ప్రభుత్వం ఈడీబీని మూసేసింది. మూసేసిన ఈడీబీని పునరుద్ధరించాం. ఈడీబీలో పనిచేసినవారందరూ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయారు. వారందరూ ఈడీబీలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారు. ఒక యంగ్ ఐఏఎస్ ఆఫీసర్ ను కూడా ఈడీబీ సీఈవోగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు.

### ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆతిశీ

రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆమె.. అంచెలంచెలుగా ఎదిగారు. మనీష్ సిసోదియా విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు ప్రధాన సలహాదారుగా వ్యవహరించి, ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు మార్చడంలో సఫలీకృతురాలయ్యారు. ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు, ర్యాలీలు చేసిన ఆమె.. ఢిల్లీ నీటి సంక్షోభం, స్వాతి మాలివాల్ దాడి కేసుల్లోనూ తన గళాన్ని బలంగా వినిపించారు. ఢిల్లీ కేబినెట్‌లో ఏకైక మహిళామంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఇలా అడుగడుగునా తనదైన రాజకీయ చతురతను ప్రదర్శించిన ఆమె.. దశాబ్ద కాలంలోనే తిరుగులేని లీడర్‌గా ఎదిగారు.

## ఇంటింటికి మంచి ప్రభుత్వం కరపత్రాల పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక 81 వ వార్డు కూటమి ప్రభుత్వం వంద రోజులు పరిపాలన పై శనివారం దాసరి గడ్డ రోడ్డు, సత్తెమ్మ తల్లి కోవెల ఏరియా, డైమండ్ కాన్వెంట్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించామని అనకాపల్లి జిల్లా టిఎన్టియుసి కార్యదర్శి దాడి వీర వెంకట అప్పారావు తెలిపారు. ఇంటింటికి మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ పాలనపై మహిళలను అడిగి తెలుసుకున్నారని, మహిళల్లో సంతోషం వ్యక్తపరుస్తున్నారని, , గత వైసిపి పాలనలో మహిళలను ఏ విషయంపై మాట్లాడిన మౌనం వహించారని, కానీ ఈరోజు అందరూ అన్ని వర్గాలు ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీలపై తీసుకుంటున్న చర్యలను ప్రజలు గమనిస్తున్నారని పెన్షన్ లబ్ధిదారులు వారిద్దరూ చల్లగా ఉండాలని దీవెనలను అందిస్తున్నారని అప్పారావు అన్నారు. ఈ కార్యక్రమంలో శరడం శాంతారాం కోరిబిల్లి మహాలక్ష్మి నాయుడు సచివాలయం కార్యదర్శి సోములు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘాల అభివృద్ధికి సహకారం అందిస్తా

**హుకుంపేట:** రైతు ఉత్పత్తిదారుల సంఘాల అభివృద్ధికి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం మండలం తడిగిరి గ్రామంలో అల్లూరి రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన వార్షిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇది మన మంచి ప్రభుత్వం కరపత్రాలను ఆవిష్కరించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన బిర్సా ముండా సభ వేదికను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల కోరిన విధంగా రహదారులను నిర్మిస్తామని చెప్పారు. గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని



స్పష్టం చేశారు. అదే విధంగా అడ్డాకుల తయారీ యూనిట్ను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. గిరిజన రైతులకు స్పైసెస్ బోర్డ్ అందిస్తున్న వ్యవసాయ ఉపకరణాలకు దరఖాస్తు చేయాలని చెప్పారు. ముందుగా స్వచ్ఛత ఈ సేవ ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనాధికారి రమేష్ కుమార్ రావు, స్పైసెస్ బోర్డ్ సీనియర్ క్షేత్ర అధికారి బి. కళ్యాణి, హుకుంపేట ఎంపీడీవో వెంకట్రావు, తాసిల్దారు రాజ్యలక్ష్మి, ఎఫ్ పి ఓ సీఈవో నాగమణి, సర్పంచ్ రంజిత్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలంలోని పాలిటెక్నికల్ కళాశాల ఆవరణలో కళాశాల ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఐ వి ఎస్ ఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమాలు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గిరీష్




రెడ్డి, బోధనా అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| **పంచాంగం** | ఆదివారం 22 -09-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>దక్షిణాయణం, వర్షరుతువు<br>భాద్రపద మాసం |
| తిథి | : బ. పంచమి రా. 09.21 |
| నక్షత్రం | : భరణి ఉ. 06.32 |
| వర్జ్యం | : సా. 05.57 ల 07.28 |

## అక్షరమే ఆయుధమై..!



ఆయన.. నడిచే అక్షరాల ఉద్యమం.. కలం యోధుడు.. మాటల మాంత్రికుడు.. నవయుగ వైతాళికుడు..!

వాడుక భాష.. గురజాడ గుండెఘోష.. మనం మాట్లాడే భాషను.. జనం మాట్లాడే భాషను ప్రశస్తం చేసేందుకు ఎన్ని పాట్లు...అటుపోట్లు.. భాషాచాందసులపై.. ఛందస్సులపై.. చండశాసనులపై తిరుగుబాట్లు.. బుడుగుగా ఉన్ననాడు జట్టుకట్టిన గిడుగుతో కలిసి ఎన్ని ప్రయత్నాలు.. ఇప్పుడు ఆ భాషే 'గురజాడ'య్యింది.. నీ కాలాన్ని..నా కలాన్ని.. మన కలల్ని ఆ గురజాడ అడుగుజాడే నడిపిస్తోంది..!

కలానికి ఇంత బలం ఉంటుందా.. అక్షరాల పేర్పు ఇంతటి మార్పునకు కా"రణం' కాగలుగుతుందా.. ఈ ప్రశ్నలకు అప్పారావు రచనలే సమాధానం.. సాంఘిక దురాచారాలపై పెన్నే గన్నుగా ఎక్కుపెట్టిన ఆయన తెగువ.. కన్యాశుల్కం నుంచి విముక్తం అయింది మగువ.. వేశ్యావృత్తిపైనా పీఠికలు.. గాలు వేసుకున్న నాటి వాటికలు..!

గురజాడ పాత్రలు ఏ కాలంలోనైనా ఎలాంటి సమాజంలో అయినా కళ్ళ ముందు కదిలే సజీవ మూర్తులు... ఒక్క గిరీశంలోనే ఎన్నెన్ని కోణాలు.. అతగాడి మాటలు రుగ్మతలపై ఎక్కుపెట్టిన బాణాలు... ప్రతి పాత్రలో ఓ ప్రయోజనం ఉబ్బితబ్బిబ్బైన జనం.. మధురవాణి.. రామప్పపంతులు..బుచ్చమ్మ నిజంగా ఉన్నారా.. ఇప్పటికీ మన మధ్య.. కాదనిపిస్తూ మిథ్య.. ఎన్నో సంస్కరణలకు గురజాడ రచనలేగా తొలిసంధ్య..!

దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్.. ఈ గీతమే భరతజాతి అవగతం మానవజాతి మనోగతం.. మనిషన్నవాడి ఇంగితం.. మరో జాతీయగీతం..! సొంతలాభం కొంత మానుకుని పొరుగువాడికి సాయపడవోయ్.. ఇంతకు మించిన నీతిసూత్రమున్నదా.. జాతికిది వేదమంత్రమే కదా! ఇలా రాశాడు గనకనే గురజాడ అప్పారావు ఆరాధ్యుడయ్యాడు సదా!

**మహాకవి గురజాడ జయంతి.. (21.09.1862)**
**సందర్భంగా అక్షర నివాళి..**
**ఎలిశెట్టి సురేష్ కుమార్**
**9948546286**

## అశ్వమేథ యాగాల చరిత్ర

పూర్వం ఒకనాడు ఈ ప్రపంచాన అధర్మం పెరిగి ధర్మం సన్నగిల్లుతున్న సమయంలో సృష్టికర్తయైన చతుర్ముఖ బ్రహ్మ తిరిగి ధర్మస్థాపన చేయాలని నిర్ణయించాడు. అందుకు తగ్గ సమయం కోసం ఎదురు చూడ సాగాడు బ్రహ్మదేవుడు. అదే సమయంలో క్షత్రీయ వంశజుడు అయిన రిపుంజయుడు బ్రహ్మదేవుని కొరకై య్గం ప్రారంభించాడు. రిపుంజయుని భక్తికి మెచ్చిన బ్రహ్మ అతని ఎదుట ప్రత్యక్షమయ్యాడు.బ్రహ్మ దేవున్ని చూసిన రిపుంజయుడు చాలా సంతోషించి ఆయనను స్తుతించాడు. రిపుంజయుడి భక్తికి మెచ్చిన బ్రహ్మదేవుడు " రిపుంజయా! నా ఈ ప్రపంచాన అధర్మమూ, అన్యాయమూ బాగా పెరిగాయి. నీవు వెంటనే రాజ్య పాలన చేపట్టి అన్నింటినీ చక్కదిద్దమని కోరాడు." అప్పుడు రిపుంజయుడు బాగా ఆలోచించి, బ్రహ్మదేవుని మాట కాదనలేక సృష్టకర్త ఎదుట ఒక షరతును ఉంచాడు. అదేమిటంటే " ఓ బ్రహ్మదేవా! మీ కోరిక మేరకు నేను రాజ్యపాలన చేస్తాను కానీ. నా రాజ్యంలో మాత్రం దేవతలకు చోటు ఉండకూడదు. అన్నీ నేనుగా ఈ రాజ్యాన్ని పరిపాలిస్తాను. నా రాజ్యవిషయాలలో దేవతల జోక్యం నేను సహించను" అని షరతు పెట్టాడు. బ్రహ్మదేవుడు ఈ షరతుకు సరేనని అంతర్థానమయ్యాడు.

ఆనాటి నుండి రిపుంజయుడు దివోదాసుడనే నామంతో కాశీ నగర కేంద్రంగా ఈ ప్రపంచాన్ని పాలించడం మొదలుపెట్టాడు. రెండవ కైలాసమైన కాశీక్షేత్రానికి అధిపతి పరమేశ్వరుడు కదా. ఆయన కూడా తనకు ప్రీతిపాత్రమైన కాశీలో అడుగేపెట్టలేక పోయాడు. దివోదాసుడు తన రాజ్యాన్ని న్యాయబద్ధంగా, ఎటువంటి బాధలు లేక అద్భుతంగా పాలిస్తున్నాడు. తన రాజ్యానికి కావలసిన ప్రతి ఒక్కటీ తనే సృష్టిస్తూ తన ప్రజలను పోషించసాగాడు. ఆఖరికి గాలి, నీరు, అగ్ని, వాన ఇలా అన్నింటినీ దేవతలతో సంబంధం లేకుండా తానే పుట్టించాడు.కాశీ క్షేత్రానికి వెళ్ళదలిచిన పరమేశ్వరుడు దివోదాసుడి కారణంగా కాశీలో అడుగే పెట్టలేకపోయాడు. రోజరోజుకూ దివోదాసుడికి గర్వం పెరిగిపోసాగింది. ఎలాగైన దివోదాసుడిని దారిలోకి తేవాలని నిర్ణయించిన పరమశివుడు పార్వతీదేవి రూపాలైన 64 మంది దేవతలను దివోదాసుడి రాజ్యానికి పంపాడు. కానీ కాశీ నగర సౌందర్యానికి మరియు దివోదాసుడి నీతిమంతమైన పాలన చూసి ఆ దేవతలందరూ ఏమి చేయలేక అక్కడే ఉండిపోయారు. ఈ విఫలయత్నం తరువాత పరమశివుడు సూర్యదేవుడిని పంపాడు. సూర్యదేవుడు ఒక జ్యోతిష్యుడి రూపంలో కాశీకి చేరాడు. కానీ ఆయన కూడా ఏమీ చేయలేకపోయాడు.

తరువాత బ్రహ్మదేవుడు ఒక సన్యాసి రూపంలో కాశీకి వళ్ళి దివోదాసుడి చేత అశ్వమేథ యాగం చేయించాడు. ఇక చివరి ప్రయత్నంగా పరమేశ్వరుడు శ్రీమహావిష్ణువు మరియు తన కుమారుడైన గణపతి ఫాయంతో ఒక ఉపాయం ఆలోచించాడు. దాని ప్రకారంగా వినాయకుడు కాశీ నగరానికి ఒక జ్యోతిష్యుడి రూపంలో అద్భుత మైన కాంతి పుంజంతో ఒంటి నిండా విభూతి రేఖలు, సింధూరం రంగు పట్టు బట్ట, ఎర్రటి శాలువా, లావు శరీరంతొ పొట్టి వాడైనా గట్టి వాడే ననిపించాడు వినాయకుడు. తన వాక్కు నిజం అవుతుందని చెప్పుతూ జనాన్ని ఆకర్షించాడు .రాజ మర్యాదలు చేస్తున్నారు.కోరికలు తీర్చుకొంటున్నారు. జరిగిందీ, జరుగుతున్నది, జరుగ బోయేదీ అన్నీ ఖచ్చితం గా చెప్పి అందరి మనసుల్ని ఆకర్షిస్తున్నాడు. మనుషులకు ఎలాంటి కలలోస్తాయో చెప్పటం, వారికొచ్చిన కలల విశేషాలను తెలియ జేయటంతో అందరి దృష్టిలోను పడ్డాడు.

ఇలా వినాయకుడి జ్యోతిష ప్రతిభ రాజ ఆస్థానానికి కూడా చేరాంది. రాణి కోరిక పై రాజు దివోదాసు ఆయన్ను ఊరేగింపుగా ఆస్థానానికి గౌరవంగా రప్పిస్తాడు. వారి అతిధ్యాన్ని పొంది నాలుగు వేదాలు, సకల శాస్త్రాలు, పురాణాల విషయాలన్నీ వారికి బోధించి మెప్పు పొందాడు. ఒక ఏకాంత ప్రదేశంలో డుంఠి వినాయకుడుతో చక్రవర్తి "మాకు ఈ ప్రజా పాలన తప్ప ఇంకా ఏమీ పని లేదా. ఏదైనా ఉంటె ఆజ్ఞాపిస్తే చేస్తాను" అన్నాడు. అప్పుడు డుంఠి మీరు సమయానికి తగ్గ మాటే అన్నారు. మీ లాగా ఇంతకు ముందెవరు ధర్మబద్ధంగా, న్యాయబద్ధంగా, ప్రజాహితంగా పరిపాలన చేయలేదు. భవిష్యత్తులో కూడా చేయబోరు. అన్ని శక్తులను లోబరచుకొని అన్నీ మీరే అయి పాలించారు. వచ్చే రోజులు మంచివి కావు. మీరు కొత్త దృష్టితో జీవించాలి. నేటికి సరిగ్గా పద్దెనిమిదో రోజున మీ జీవితానికి ఒక సుముహూర్తం వస్తోంది. ఒక తేజో రాశి బ్రాహ్మణోత్తముడు మీ దర్శనం కోరుతాడు. ఆయన చెప్పి నట్లు నడుచుకోండి. మీ జన్మ చరితార్థమయ్యే రోజు ఆ రోజే. అని చెప్పి డుంఠి తన ఆశ్రమానికి వెళ్లి పోయాడు

శివ్గా మేరకు కాశీ రాజైన దివోదాసుణ్ణి కాశీ నుండి పంపించివేయడానికి శ్రీ మహవిష్ణువే ఆ బ్రహ్మణుని రూపంలో కాశీకి వచ్చాడు. అయితే తన వేదాంతంతో, మాటల గారడితో నారాయణుడు దివోదాసుడి మనసును వైరగ్యం వైపుకు మరల్చాడు. అప్పుడు దివోదాసుడు తన కుమారిడికి రాజ్యం అప్పగించి తాను అడవులలోకి వెళ్ళి సమాధి చెంది శివునిలో ఐక్యం అయ్యాడు. అలా శివ కార్యం పూర్తి చేసిన నారాయణుడు, కాశీ నగర అందాలను చూస్తూ నగరమంతా విహరిస్తూ, అక్కడి గంగా తీరంలోని పంచగంగా ఘాట్ కు చేరుకున్నాడు...అదే సమయంలో ఆ ఘాట్ వద్ద 'అగ్ని బిందు' అనే పేరు గల ఋషి తపస్సు చేసుకుంటున్నాడు... శ్రీ మహా విష్ణువును చూసిన అగ్ని బిందు భక్తి పారవశ్యంలో నారాయణుని పలు విధాలుగా కీర్తించి,స్తోత్రం చేశాడు. మహర్షి అగ్నిబిందు భక్తికి మెచ్చిన నారాయణుడు ఆ ఋషిని ఏదైనా వరం కోరుకొమ్మన్నాడు... అప్పుడు అగ్నిబిందు "నారాయణా! నీవు బిందుమాధవునిగా ఈ ప్రదేశంలోనే ఉండి భక్తులను అనుగ్రహించు.." అని అన్నాడు. అగ్నిబిందు కోరిన వరాన్ని ఇచ్చిన నారాయణుడు... తాను ఎప్పుడూ ఈ పంచగంగా ఘాట్ లోనే ఉంటానని అగ్నిబిందు ఋషిని అనుగ్రహించాడు. తాను కృత యుగంలో ఆదిమాధవునిగా, త్రేతా యుగంలో ఆనందమాధవునిగా, ద్వాపర యుగంలో శ్రీమాధవైనిగా, కలి యుగంలో బిందుమాధవుగా పూజలందుకుంటానని చెప్పి అంతర్ధానమౌతాడు....

ఆలయ విశేషాలు:ఈ ఆలయం ఉత్తరప్రదేశ్ లోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వారణాసిలో ఉంది. ఈ ఆలయం వారణాసిలోని గంగా నది తీరంలోని పంచగంగాఘాట్ లో ఉంది. వారణాసి చేరుకున్న భక్తులు... గంగా నదిలో పడవ ద్వారా ఈ ఘాట్ కు చేరుకొని, ఈ ఆలయానికి చేరుకోవచ్చు లేదా కాలినడకన పంచగంగాఘాట్ కు చేరుకొని,ఆలయానికి చేరుకోవచ్చు. ఈ పంచగంగా ఘాట్ లోనే బిందుమాధవుడి దయవలనే భక్త కబీర్ దాసు గారికి రామానందస్వామి గారు గురువుగా మారారు. ఆయన రామానందుని శిష్యుడు ఎలా అయ్యాడో కథగూడా ప్రచారంలో వుంది. ఇది భారతంలోని ఏకలవ్యుని కథలాంటిదే. కబీరు నిమ్నజాతిలో పుట్టాడు గనుక రామానందుడు ఆయనను శిష్యునిగా స్వీకరించ లేదట. అయినప్పటికీ కబీరు మాత్రం త్రికరణ శుద్ధిగా ఆయననే నమ్ముకున్నాడట. ఒకనాడు 'బ్రహ్మ ముహూర్త' వేళలో కబీరు కాశీలోని పంచగంగా ఘాట్ మెట్లపై అడ్డంగా పడుకున్నాడట. అలవాటు ప్రకారం ఆ సమయంలో గంగాస్నానానికి వెళ్ళే రామానందుడి కాలు కబీరు శిరస్సును తాకిందట. తన కాలు ఎవరితలకో తగిలినందుకు చింతిస్తూ ఆ స్వామీజీ 'రామ్, రామ్' అనుకుంటూ స్నానానికి వెళ్ళిపోయాడట. అంతే తాను రామానందుని శిష్యుడనని కబీరు ప్రకటించుకున్నాడట. ఈ కథ విన్న రామానందుడు సంతోషాంతరంగుడై కబీరును తన శిష్యునిగా పరిగణించాడట.

ప్రసిద్ధ యోగి శ్రీత్రైలింగ స్వామి వారు కూడా పంచగంగాఘాట్ లోనే ఉన్నట్టు ఓ కథ కూడా ఉంది.వంగ సంవత్సరం 1207లో శ్రీ త్రైలింగ స్వామీజీ దశాశ్వమేథఘాట్ వదిలి, పంచగంగా ఘాట్‌లోని బిందుమాధవుని వద్ద నివ సింపసాగారు. అప్పుడు ఆయన ఎవరితోనూ మాట్లాడేవారు కారు. ఎక్కడికి వెళ్ళేవారూ కాదు. అప్పటినుంచీ అందరూ ఆయనను "మౌనీబాబా" అనేవారు. స్వామీజీ సంజ్ఞలతోనే అన్ని పనులూ నిర్వహించేవారు. చాలా అవసరమనిపిస్తే, ఒకరిద్దరు పుణ్యాత్ములతో ధార్మిక చర్చ చేసి, దాని అర్థతాత్పర్యములు వివరించేవారు. మనస్సులోని సందేహాలను తొలగించేవారు. అందరి పట్ల దయ చూపుతూ ఉండేవారు.

విశాఖ సమాచారమ్

ఆదివారం 22-09-2024

## కాలం పరివర్తన

యవ్వనంలో ఉన్నప్పుడు "మొటిమల్ని" గురించి బాధపడే వాళ్ళం!

ముసలితనం వచ్చినప్పుడు "ముడతల్ని" గురించి బాధపడుతుంటాం!!

యవ్వనంలో ఉన్నప్పుడు "ఆమె" చెయ్యి పట్టుకోవాలని ఆశతో ఎదురుచూసే వాళ్ళం!

ముసలితనం వచ్చినప్పుడు ఎవరైనా వచ్చి "చేయి" పట్టుకుంటారా... అని ఎదురు చూస్తుంటాం!!

యవ్వనంలో ఉన్నప్పుడు నా తల్లిదండ్రులు నన్ను "ఒంటరిగా" వదిలేస్తే బాగుండును అనుకునేవాళ్ళం! ముసలితనం వచ్చినప్పుడు అందరూ "ఒంటరిగా" వదిలేస్తారేమో... అని బాధపడుతుంటాం!!

యవ్వనంలో ఉన్నప్పుడు ఎవరైనా సలహాలు ఇస్తే "చికాకు" పడేవాళ్ళం!

ముసలితనం వచ్చినప్పుడు ఎవరూ కనీసం మాట్లాడటం" లేదే అని బాధపడుతుంటాం!!

యవ్వనంలో ఉన్నప్పుడు "అందాన్ని" ఆస్వాదించే వాళ్ళం!

ముసలితనం వచ్చినప్పుడు మన చుట్టూ ఉన్న ప్రతి దాంట్లోనూ "అందాన్ని" చూసుకుంటుంటాం!!

యవ్వనంలో ఉన్నప్పుడు నాకు"చావు" లేదు అనుకుంటాం!

ముసలితనం వచ్చినప్పుడు రోజులు దగ్గర పడ్డాయి" అని బాధపడుతుంటాం!!

యవ్వనంలో ఉన్నప్పుడు స్నేహితులతో ప్రతి క్షణాన్ని పండగచేసుకునే వాళ్ళం!

ముసలితనం వచ్చినప్పుడు ఆ "తీపి జ్ఞాపకాల్ని" నెమరు వేసుకుంటుంటాం!!

యవ్వనంలో ఉన్నప్పుడు "నిద్రలేవడం" కష్టంగా ఉండేవాళ్ళం!

ముసలితనం వచ్చినప్పుడు "నిద్రపోవడానికి" కష్టపడుతుంటాం!!

యవ్వనంలో ఉన్నప్పుడు ధైర్యంగా "గుండెల మీద" పిడిగుద్దులతో గుద్దుకునే వాళ్ళం!

ముసలితనం వచ్చినప్పుడు ఈ "గుండె ఎప్పుడు ఆగిపోతుందో అని భయపడుతుంటాం!!

కనుక... జీవితంలో రకరకాల "ఆటు పోట్లు " వస్తుంటాయి. దేనికీ భయపడ కూడదు.!

ధైర్యంగా ఎదుర్కోవడమే జీవిత లక్ష్యం కావాలి. అదే నిజమైన "జీవితానుభవం" !!

అది "యవ్వనంలోనైనా... ముసలితనంలోనైనా... అన్న సత్యాన్ని గ్రహిస్తే జీవితం చాలా "ప్రశాంతంగా" ఉంటుంది.!!

అందుకే... యవ్వనంలో... విర్రవీగకు!

వృద్ధాప్యంలో... బాధ పడకు!!

## జీవీఎంసీ క్రికెట్ జట్టు ఘన విజయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరం లో గల జింక్ మైదానంలో జరిగిన తొలి క్రికెట్ మ్యాచ్ లో జీవీఎంసీ జట్టు ఘనవిజయం సాధించిందని జీవీఎంసీ స్పోర్ట్స్ డైరెక్టర్ (ఇన్ చార్జ్) రాజు తెలిపారు. జింక్ మైదానంలో శనివారం జరిగిన వి.డి.సి.ఏ ఇన్స్టిట్యూషన్ పూల్ "సి" గ్రూప్ మ్యాచ్లో జీవీఎంసీ క్రికెట్ జట్టు నాలుగు వికెట్ల తేడాతో హెచ్.పి.సి.ఎల్ జట్టుపై ఘన విజయం సాధించిందని, మొదటిగా బ్యాటింగ్ చేసిన హెచ్ పి సిఎల్ జట్టు 18 ఓవర్లలో 117 పరుగులు చేసి ఆల్ అవుట్ కాగా, హెచ్.పి.సి.ఎల్ తరపున వివేక్ 41 పరుగులు చేశారని, జీవీఎంసీ తరపున త్రినాథ్ 3, సునంద 2, ప్రకాష్, సుబ్రహ్మణ్యం, అనిల్ తలోక ఒక వికెట్ సాధించారని, అనంతరం బ్యాటింగ్ కు దిగిన జీవీఎంసీ జట్టు 18.4 ఓవర్లలో కేవలం 6 వికెట్లు నష్టానికి 118 పరుగులతో ఘన విజయం సాధించిందని, జీవీఎంసీ తరపున నరేష్ 61 పరుగులు చేశారని, జీవీఎంసీ జట్టు విజయానికి ముఖ్య పాత్ర పోషించిన త్రినాథ్, సునంద, ల అద్భుతంగా బ్యాటింగ్ ప్రతిభ చూపిన నరేష్, జీవీఎంసీ క్రికెట్ జట్టు టీం మేనేజర్ సన్యాసిరావు(సన్నీ)లను జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, అదనపు కమిషనర్ డివి రమణమూర్తి అభినందించి మరిన్ని విజయాలు జివిఎంసికి అందించాలని వారిని ప్రొత్సహించడమైనదని స్పోర్ట్స్ డైరెక్టర్ తెలియజేశారు.

# కనీస వేతనాలకై వైద్య ఒప్పంద కార్మికుల ఆందోళన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాలో 8 ప్రభుత్వం అసుపత్రి లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూర్టీ, ఫెస్ట్ కంట్రోల్, సూపర్ వైజర్ కార్మికులు దశల వారి ఆందోళన తో ఫలితం లేక పోవడం వలన గత్యంతరం లేని పరిస్థితి లలో ఈ నెల 30నుంచి సమ్మె వెళ్ళుతున్నట్లు కార్మికులు తెలిపారు .శనివారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ఆధ్వర్యంలో కార్మికులు 21వ రోజు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపారుఈ సందర్భంగా కార్మికులు నిరసన తెలుపుతున్న అధికారులు నిమ్మకు నిరీరైతున్నట్లు వ్యవరించడం తగదు అన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒప్పంద కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలని ,సంవత్సరానికి 2జతలు యూనిఫామ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు సమస్యలును సంబందించిన అధికారులు 29లోగా జోక్యం చేసుకొని పరిష్కారం చేసి 30నుంచి జరిగే విధుల బహిష్కరణ కార్యక్రమం నివారించగలరని లేకుంటే అధికారులు బాధ్యత వహించాలిఅన్నారు కార్యక్రమంలో ఎస్. సంతోష్, నూకరాజు, వెంకట లక్ష్మి, అడ్డా ప్రసాద్, సుదీర్, సూరిబాబు, లోవరాజు , లక్ష్మి, జగన్నాధం, అడవి రాజు, రామకృష్ణ, శివ పాల్గొన్నారు.

# విడివికె ఉత్పత్తుల కోసం ప్రత్యేక కేంద్రాలు



**పాడేరు:** మూడు లేదా నాలుగు వన్ ధన్ వికాస కేంద్రాలను అనుసంధానం చేస్తూ విడివికె హబ్‌లను ఏర్పాటు చేస్తామని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ వెల్లడించారు. వెలుగు అధికారులు, ఎపిఎంలతో వన్ ధన్ వికాస కేంద్రాల నిర్వహణ, వన్ ధన్ వికాస కేంద్రాల సభ్యులకు అందించిన శిక్షణలు, ఉత్పత్తులు, భవన నిర్మాణాలు, మౌలిక యంత్ర పరికరాలపై శనివారం ఐటిడిఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడివికెలు బలోపేతానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐటిడిఏ పరిధిలో 106 విడివికెలు 8 పివిటిజ విడివికెలు ఉన్నాయన్నారు. వాటిలో ఎన్నింటికి భవనాలు ఉన్నాయని, సమకూర్చిన యంత్ర పరికరాలు, సభ్యులకు ఇచ్చని శిక్షణలపై ఆరా తీసారు. శిక్షణ పూర్తి చేసిన విడివికెలను వినియోగంలోకి తీసుకు రావాలన్నారు. నాలుగు విడివికెలను అనుసంధానం చేసి ఒక హాబ్ను ఏర్పాటు చేస్తామన్నారు. విడివికెలలో సేకరిస్తున్న అడ్డాకులు, చింతపండు, చీపుర్ల తయారీ, మిల్లెట్ బిస్కెట్ల తయారీ కి విడివికెల ద్వారా సేకరిస్తున్న ముడి సరుకులను విడివికె హబ్లకు చేర్చి ఉత్పత్తులను ప్రారంభించాలని పేర్కొన్నారు. విడివికెల నిర్వహణకు అవసరమైన యంత్ర పరికరాలు, మౌలిక సదుపాయాలు

కల్పిస్తామని పేర్కొన్నారు. భవనాలు, యంత్ర పరికరాలు ఉన్న విడివికెలు ఉత్పత్తులు ప్రారంభించాలని చెప్పారు. గిరిజన ఉత్పత్తుల సేకరణ కేంద్రాలలో ఇద్దరు సమన్వయకర్తలను నియమించి రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అడ్డాకులతో ప్లేట్లు, కప్పులు తయారు చేయాలని స్పష్టం చేసారు. బిస్కెట్ తయారీ యూనిట్కు అవసరమైన యంత్రాలను సమకూరుస్తామన్నారు. అన్ని హబ్లలో వచ్చే నెలాఖరు నాటికి ఉత్పత్తులు ప్రారంభించాలన్నారు. ఐటిడిఏ లో నిర్వహించే సమావేశాలకు విడివికె ఉత్తులను వినియోగించాలని సూచించారు.

ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర రావు, ఎం. వేంకటేశ్వరరావు, డి. ఆర్. డి. ఏ పి.డి.వి.మురళి, 11 మండలాల ఏరియా కో ఆర్డినేటర్లు, వెలుగు ఏపియంలు, సబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వాహకులకు డిఎంహెచ్ఓ హెచ్చరిక



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** వైద్యారోగ్యశాఖ నిబంధనలను ప్రైవేటు ఆసుపత్రులు ఖచ్చితంగా అమలు చేయాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహనరావు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన డిపిఎంఓ డా. రఘుకుమార్,వైద్య బృందంతో కలిసి పట్టణంలో శుభం డయాబెటిక్ & స్పెషాలిటీ కేర్, శ్రీ సాయి సూపర్ స్పెషాలిటీ డెంటల్ కేర్ ఆసుపత్రులను శనివారం తనిఖీలు చేపట్టారు. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్,రెన్యువల్ తేదీలు, అర్హత ధ్రువ పత్రాలు సంబంధిత రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రి లో ఉండాల్సిన వైద్య పరికరాలు, పరీక్ష కిట్లు నాణ్యత, పనితీరు పరిశీలించారు. బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ పక్కగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉపయోగించిన సూదులు, సెలైన్, కాటన్ తదితర వ్యర్థాలను నిర్దేశించిన మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు.ఫైర్ సేఫ్టీ నిర్వహణ,రోగుల టాయిలెట్ల శుభ్రత నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. శుభం స్పెషాలిటీ కేర్ లో వైద్య పరీక్షల ఫీజు వివరాల లిస్ట్ ను ప్రదర్శించక పోవడం, నిర్దేశించిన బోర్డు,ల్యాబ్ కు సంబంధించిన కొన్ని దృవపత్రాల వివరాలపై ఆరా తీసి నిర్ణీత గడువులో పునరుద్ధరించాలని ఆదేశించారు. రోగుల ఆరోగ్య తనిఖీల,వైద్య పరీక్షల వివరాలు రికార్డులో స్పష్టంగా ఉండాలన్నారు. ఆరోగ్య సూచనలు, సలహాలు తెలియజేసే గోడ పత్రికలు ఉండాలన్నారు. వారి వెంట డెమో యోగేశ్వరరెడ్డి, ఈఓ సత్తిబాబు తదితరులు ఉన్నారు.

# సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో "లుమియర్ 2కె24" -అంతర కళాశాలల పోటీలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థుల్లో సృజనాత్మకతని, సమర్థవంతమైన కమ్యూనికేషన్‌ను ప్రోత్సహించడానికి ఎక్స్టెంపోర్,పద్య పఠనం,గ్రామర్ క్విజ్ ,వినూత్న మైన సృజనాత్మక నమూనాల ప్రదర్శన వర్డ్ లాడర్ - మేధో పజిల్- టంగ్ ట్విస్టర్లు మోనోలాగ్ పోటీలని నిర్వహించామని ఆంగ్ల విభాగ అధ్యక్షులు డా. సుధ తెలిపారు. కళాశాల విద్యార్థినులతో పాటు విశాఖపట్నంలోని 8 డిగ్రీ కళాశాలల విద్యార్థినులు కూడా ఈ పోటీల్లో పాల్గొన్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ లుమియర్ 2కె24 శనివారం ఉదయం 9:30 గంటలకుఈ ఫెస్ట్‌ని ప్రారంభించారు. సెయింట్ జోసెఫ్ తో పాటు వి. ఎస్ . కృష్ణ, గాయత్రి, ఎ.వి.ఎన్ , సెయింట్ ఏన్స్ విజేతలు గా నిలిచారు. ముఖ్య అతిథి గా ద్వితీయ భాష విభాగ అధ్యక్షులు పి.కె.జయలక్ష్మివిచ్చేసి జ్ఞాపికలు ప్రమాణపత్రాలు అందజేసారు. పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. నళిని, వీణ, ప్రమీల, డా. సుధ, డా.టోనియా,డా. చైతన్యతో పాటు ఆంగ్ల విద్యార్థినులు పాల్గొన్నారు. వీణ, చైత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఏయూ పరీక్షల విభాగం ప్రక్షాళన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరీక్షల విభాగాన్ని ప్రక్షాళణ చేసే దిశగా చర్యలు ప్రారంభించినట్లు ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణ రావు తెలిపారు. పరీక్షల విభాగంలో సి.సి కెమేరాలను ఏర్పాటు చేయడం, ప్రవేశాలను క్రమబద్ధీకరించడం జరుగుతుందన్నారు. బయటి వ్యక్తులు, అనధికార వ్యక్తుల ప్రవేశాలను పూర్తిస్థాయిలో నియంత్రించడం జరుగుతుందన్నారు. సిబ్బంది, విద్యార్థులు తమ గుర్తింపు కార్డులు చూపించి పరీక్షల విభాగంలోకి వెళ్లవలసి ఉంటుందన్నారు. ఉద్యోగులు ఎవరైనా తమ విధుల నుంచి బటయకు వెళ్లాలంటే సంబంధింత పరీక్షల విభాగం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అనుమతి తీసుకోవాలన్నారు. కార్యాలయ పనివేళల్లో ఉద్యోగులు తప్పనిసరిగా తమ విభాగంలో అందుబాటులో ఉండాలన్నారు. విద్యార్థులు దళారులను, మధ్యవర్తులను సంప్రదించవద్దని, నేరుగా కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, ఇతర అధికారులను సంప్రదించాలన్నారు.

## యారాడ బీచ్‌లో కొట్టుకుపోయిన ఇటలీ సందర్శకులు - కాపాడిన జీవీఎంసీ లైఫ్ గార్డ్స్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తీర అందాలను తిలకించేందుకు వచ్చిన పర్యాటకులు, సందర్శకులు నగరం లో గల బీచ్ లలో సముద్ర స్నానానికి దిగి ప్రాణాపాయానికి గురికారాదని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు.

శనివారం యారాడ బీచ్ తీరంలో ఇటలీ దేశానికి చెందిన 7 గురు పర్యాటకులు నగరం లో యారాడ సముద్ర తీరంలో స్నానం చేస్తుండగా అందులో 4 గురు రిప్ కరెంట్ లో చిక్కుకొని సముద్రంలోనికి వెళ్ళిపోతున్న వారిని జీవీఎంసీకి చెందిన లైఫ్ గార్డులు కె.వెంకటేష్, కె.లోవరాజు, సిహెచ్ శ్రీనివాసు గమనించి వారిని ఒడ్డుకు చేర్చి ప్రాణాలను రక్షించడమైనదని, అక్కడే వున్న మెరైన పోలీసులకు వారిని జివిఎంసి లైప్ గార్డులు అప్పగించడమైనదని కమిషనర్ తెలిపారు. విశాఖ సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా, సుందరంగా నిత్యం జివిఎంసి తీర్చిదిద్దడం జరుగుతోందని, కావున నగర ప్రజలు, నగరానికి విచ్చేస్తున్న సందర్శకులు, పర్యాటకులు సముద్ర తీర ఆహ్లాదవాతావరణాన్ని ఆశ్వాదించి తిలకించాలని, సముద్ర స్నానాలకు వెళ్ళి తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకోరాదని ఈ సందర్భంగా కమీషనరు విజ్ఞప్తి చేశారు.

# పవన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య



వైసీపీ నుంచి ఇతర పార్టీలలోకి వలసలు కొనసాగు తున్నాయి. ఇటీవలే వైసీపీకి మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య రాజీనామా చేశారు. శనివారం ఆయన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. కిలారి రోశయ్య ఆదివారం జనసేనలో చేరుతారని ఆ పార్టీ వర్గాలు ప్రకటించాయి.

2019 ఎన్నికల్లో రోశయ్య పొన్నూరు నియోజకవర్గం నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2024 ఎన్నికల్లో గుంటూరు లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. రోశయ్యతో పాటు ఆయన వియ్యంకుడు రవిశంకర్ కూడా జనసేన తీర్థం పుచ్చుకోనున్నారు.

# ఇలాంటి ద్రోహులను క్షమించకూడదు: నాగబాబు

పవిత్రమైన తిరుమల లడ్డూ తయారీకి వినియోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందనే అంశం కలకలం రేపింది. ఈ అంశంపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవు తున్నాయి. దీనిపై జనసేన నేత, సినీ నటుడు నాగబాబు స్పందిస్తూ... ద్రోహులను క్షమించకూడదని పేర్కొన్నారు.

ఎక్స్ వేదికగా నాగబాబు స్పందిస్తూ.. "ప్రపంచ ప్రసిద్ధి గాంచిన 'తిరుమల తిరుపతి దేవస్థానం' ప్రసాదాన్ని జంతు కొవ్వుతో, చేప నూనెతో కల్తీ చేసి కోట్లమంది హిందువుల మనోభావాలతో ఆడుకోవడం క్షమించరాని నేరం. పాపం చేసి కోట్లు కూడగట్టుకున్నాం అనుకున్నారు కానీ... కోట్ల మంది హిందువుల గోడు కూడగట్టుకున్నారు అని గుర్తించలేకపోయారు. ఒక వ్యక్తి ఒక మతాన్ని స్వీకరించి ఆ దేవున్ని నిష్టతో పూజించి ఆ దేవుడికి ప్రసాదం అర్పించడం జరుగుతుంది. తదుపరి ఆ ప్రసాదాన్ని భుజిస్తే ఆ దేవుడే వారితో మమేకమైనట్టు నమ్ముతారు. అంతటి విశిష్టమైన ప్రసాదాన్ని అందులోను తిరుమల వంటి ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రంలోని లడ్డూ ప్రసాదాన్ని నాలుగు రాళ్ళ మిగుల్చుకోవాలనే దురుద్దేశంతో... జంతు కొవ్వు సైతం వెయ్యడానికి వెనకాడని ఇలాంటి ద్రోహుల్ని క్షమించకూడదు. అందుకే తితిదేలాంటి శాఖలలో హిందుత్వాన్ని ఆచరించే వారుంటేనే ఇలాంటి అవాంఛనీయమైన సంఘటనలు పునరావృతం అవ్వవని నమ్ముతూ ఈ హేయమైన చర్యని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ట్వీట్ చేశారు.

# జుట్టు ఎంత ఆరోగ్యంగా ఆరోగ్యంగా, పోడవుగా వుండాలంటే



ఈ కాలంలో జుట్టు సంరక్షణ గురించి శ్రద్ధ చాలా పెరిగింది. ముఖ్యంగా పార్లర్లకు వెళ్లి హెయిర్ కేర్ ట్రీట్మెంట్ తీసుకోవడానికి బదులు ఇంటి పట్టునే సహజంగా జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి చాలామంది ఆసక్తి చూపిస్తారు. వంటింట్లో ఉండే పదార్థాలు జుట్టును దెబ్బతినకుండా, ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా జుట్టును రిపేర్ చేస్తాయి. ఇంతకీ జుట్టును ఆరోగ్యంగా మార్చే వంటింటి పదార్థం ఏంటో అదెలా ఉపయోగపడుతుందో తెలుసుకుంటే..

**కాఫీ..**ప్రతి వంటింట్లో కాఫీ పొడి తప్పకుండా ఉంటుంది. ఉదయాన్నే పొగలు కక్కే కాఫీ లేనిది చాలామందికి ఏ పని మొదలు పెట్ట బుద్ధి కాదు. కానీ కాఫీ జుట్టు సంరక్షణలో అద్భుతంగా సహాయపడుతుంది. ఇది జుట్టును ఆరోగ్యంగా మార్చడమే కాకుండా జుట్టుకు మెరుపు ఇస్తుంది. జుట్టును బలంగా మారుస్తుంది.

**ఎలా వాడాలి?**కాఫీని జుట్టుకు ఉపయోగించడం సులభం. కొబ్బరి నూనె లేదా ఆలివ్ నూనెలో కాఫీని కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మూలాలకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేసుకోవాలి. దీన్ని 30 నుండి 40 నిమిషాలు అలాగే ఉంచి ఆ తరువాత తేలికపాటి షాంపూతో కడగాలి. ఈ కాఫీ మాస్క్ జుట్టును బలపరుస్తుంది. జుట్టును మెరిచేలా చేస్తుంది.

**కెఫీన్** :కాఫీలో కెఫీన్ ఉంటుందనే విషయం తెలిసిందే.. అయితే ఈ కెఫీన్ జుట్టు మూలాలకు పోషణ ఇచ్చి జుట్టు నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**రక్తప్రసరణ..**జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే తల చర్మానికి రక్త ప్రసరణ అవసరం. కాఫీలో ఉండే కెఫీన్ జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

**పలుచని జుట్టు..**చాలామంది జుట్టు పలుచగా ఉన్న సమస్యతో ఇబ్బంది పడుతూ ఉంటారు. ఇలాంటి వారు కాఫీ ఉపయోగిస్తే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు పలుచబడటం అనే సమస్యను తగ్గించడంలో కాఫీ అద్భుతంగా సహాయపడుతుంది.

**పొడి జుట్టు..**జుట్టు పొడిబారి, నిస్తేజంగా ఉన్నప్పుడు కాఫీని ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. కాఫీని జుట్టుకు ఉపయోగించడం వల్ల జుట్టుకు మెరుపు వస్తుంది.

**చుండ్రు..**చుండ్రు సమస్యతో ఇబ్బంది పడేవారు కాఫీని ఉపయోగిస్తే మంచి ఉపశమనం ఉంటుంది. కనీసం వారానికి ఒకసారి కాఫీని ఉపయోగిస్తుంటే జుట్టుకు మేలు జరుగుతుంది.



## సూజీ, రవ్వకు తేడా ఏంటి? ఏది ఎక్కువ ఆరోగ్యం..!



అన్నం తరువాత భారతీయులు ఎక్కువ తినే ఆహారాలలో చపాతీ.. దాని తరువాత సింపుల్ గా అయిపోయే ఉప్మా ముందు వరుసలో ఉంటాయి. ఉప్మాను బ్యాచ్లర్ కుర్రవాళ్లు కూడా ఈజీగా వండేసుకుని తింటుంటారు. అత్యవసరంగా టిఫిన్ చెయ్యాల్సి వచ్చినా, సమయం ఎక్కువ లేకపోయినా ఉప్మానే ఎక్కువ మంది ఛాయిస్. అయితే ఉప్మా తయారు చేయడానికి చాలామంది రెండు రకాల రవ్వలు ఉపయోగిస్తారు. ఒకటి సూజీ, మరొకటి రవ్వ. రెండు రవ్వలతో వండే వంటలు చాలా రుచిగా ఉంటాయి. చాలామందికి వీటి మధ్య తేడా అంతగా తెలియదు.




రెండింటిలో ఏది ఎక్కువ ఆరోగ్యమో తెలుసుకుంటే.. చాలామంది వంటల్లో రవ్వను ఉపయోగిస్తారు. వీటిలో సూజీ, రవ్వ అని రెండు రకాలు ఉంటాయి. ఈ రెండింటిని వివిధ రకాలుగా ఉపయోగిస్తారు. వీటిలో రవ్వను ఉప్మా, రవ్వ దోశ, రవ్వ ఇడ్లీ, కొన్ని రకాల స్వీట్ల తయారీలో ఉపయోగిస్తారు. అదే విధంగా సూజీతో కిచిడి, ఉప్మా వంటి ఆహారాలు వండుకుంటారు. ఈ రెండు రవ్వలను దురుమ్ గోధుమల తోనే తయారు చేస్తారు.

**సూజీ..**సూజీ తో అనేక రకాల స్నాక్స్ నుండి తీపి వంటకాల వరకు చాలా తయారు చేస్తారు. ముఖ్యంగా ఆరోగ్యకరమైన అల్పాహారంలో సూజీని ఎక్కువగా ఉపయోగిస్తారు.

**రవ్వ..**సూజీని ఇష్టపడే వారు అధికమే అయినా రవ్వకు కూడా ఫ్యాన్స్ ఎక్కువే ఉన్నారు. రవ్వతో ఉప్మా, రవ్వ డోక్లా, రవ్వ లడ్డు, రవ్వ కచోరీ, రవ్వ ఇడ్లీ, రవ్వ దోస మొదలైనవి తయారు చేస్తారు.

**పోషకాలు..**సూజీలోనూ, రవ్వలోనూ పోషకాలు మెరుగ్గా ఉంటాయి. వీటిలో ఫైబర్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, సోడియం, ప్రోటీన్, జింక్, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి కండరాలను దృఢంగా ఉంచుతాయి. సూజీలో విటమిన్-బి3 ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. సూజీని అయినా, రవ్వను అయినా అల్పాహారంలో తీసుకుంటే రోజంగా శక్తితో ఉండవచ్చు. అలసట, బలహీనత సమస్యలు దూరం అవుతాయి.

ఏది మేలు..

సూజీ బరకగా ఉంటుంది. ఇది జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీనికి కూరగాయలను ఎక్కువ మొత్తం జోడించి వండుకుని తినడం వల్ల మంచి డైటింగ్ ఫుడ్ లాగా సహాయపడుతుంది. ఇది వండటానికి నూనె కూడా కాస్త తక్కువే అవసరం.

రవ్వ నునుపుగా ఉంటుంది. ఇది తొందరగా జీర్ణం అవుతుంది. కానీ ఇందులో కార్బోహేడ్రేట్లు సూజీ తో పోలిస్తే తక్కువే. ఇది తొందరగా జీర్ణం అవుతుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారికి మంచిది. దీని తయారీకి కొంచెం నూనె అదనంగా అవసరం అవుతుంది. తీపి పదార్థాల తయారీ కోసం అయితే మైదా, మార్కెట్లో దొరికే ఇన్స్టంట్ ఫుడ్స్ కంటే రవ్వతో చేసేవి ఆరోగ్యం.

# హాయిగా నిద్ర పోవాలంటే

పడుకోగానే కేవలం నిమిషాల మీద గాఢమైన నిద్రలోకి వెళ్లేవారు కొందరుంటారు. ఇలా నిద్రపోయేవారిని అదృష్టవంతులని చెప్పవచ్చు. కానీ కొందరికి మాత్రం ఏం చేసినా నిద్ర పట్టదు.

**ఫిక్స్ చేసుకోవాలి..**నిద్ర బాగా పట్టాలి అంటే ఒక సమయాన్ని నిర్దేశించుకోవాలి. పడుకోవడానికి, లేవడానికి ఒక నిర్ణీత సమయాన్ని కేటాయించుకుంటే సమయానికి పడుకోగానే నిద్ర వస్తుంది.

**స్క్రీన్ టైం..**నిద్రకు ఆటంకం కలిగించే వాటిలో స్క్రీన్ అతి పెద్ది. టీవి, ల్యాప్టాప్, ఫోన్ ఇలా ఏదైనా సరే పడుకునేవరకు చూడకూడదు. వీటి నుండి వెలువడే నీలి రంగు కాంతి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నిద్ర పోవడానికి కనీసం గంట ముందు వీటిని బంద్ చేయాలి.

**ఆహారం..**రాత్రి సమయంలో తీసుకునే భోజనం ఎప్పుడూ తేలికగా సులువుగా జీర్ణమయ్యే విధంగా ఉండాలి. అలాగే నిద్రకు కనీసం గంట లేదా రెండు గంటల ముందే ఆహారం తీసుకోవాలి. ఇది ఆహారం జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భారీగా ఉన్న ఆహారం తీసుకుంటే గ్యాస్, ఉబ్బరం, అజీర్తి, కడుపులో యాసిడ్లు ఏర్పడటం వంటి సమస్యలు వస్తాయి.



**ధ్యానం లేదా ప్రాణాయామం..**కుదిరితే నిద్రపోవడానికి ముందు ధ్యానం లేదా ప్రాణాయామం చేయాలి. ఇది ఒత్తిడి, ఆందోళనను దూరం చేస్తుంది. శరీరాన్ని విశ్రాంతి స్థితికి తీసుకుని వస్తుంది. దీని వల్ల నిద్ర బాగా పడుతుంది.

**పాలు..**నిద్రపోయే ముందు గోరువెచ్చని పాలు తాగడం చాలా మంది అలవాటు. పాలలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ శరీరంలో మెలటోనిన్ స్థాయిని పెంచుతుంది.

**వాతావరణం..**నిద్ర బాగా పట్టాలంటే పడుకునే ప్రదేశం కూడా బాగుండాలి. నిద్రపోయే ప్రదేశం చాలా ప్రశాంతంగా ఉండాలి. గదిలో పెద్ద శబ్దంతో పాటలు, నిద్రకు భంగం కలిగించే వాతావరణాన్ని నివారించాలి.

# ధనలాభాన్ని సూచించే పుట్టుమచ్చ

సాధారణంగా ప్రతి ఒక్కరి శరీరంపై పుట్టుమచ్చలు వుంటూనే వుంటాయి. కొన్ని పుట్టుమచ్చలు స్పష్టంగా వుంటే .. మరికొన్ని పుట్టుమచ్చలు అస్పష్టంగా వుంటాయి. కొన్ని తేనెరంగులోను మరికొన్ని నల్లగాను కనిపిస్తుంటాయి. ఇక తెల్లనిరంగులో ఉన్నవారి వంటిపై పుట్టుమచ్చలు స్పష్టంగా కనిపిస్తే, కాస్త చామనఛాయగాను నల్లగాను ఉండేవారి శరీరంలో అవి కలిసిపోతూ వుంటాయి.

ప్రాచీనకాలం నుంచి వ్యక్తులను నిర్ధారించుకోవడంలో పుట్టుమచ్చలు ప్రధానమైన పాత్రను పోషిస్తూ వచ్చాయి. అలాగే శరీరంలోని వివిధ ప్రదేశాలలో గల పుట్టుమచ్చల వలన వివిధ ఫలితాలు ఉంటాయనే విశ్వాసం కూడా ఆనాటి నుంచీ వుంది. అయితే ఈ పుట్టుమచ్చల విషయాన్ని కొంతమంది విశ్వసిస్తుంటారు. మరికొంతమంది పెద్దగా పట్టించుకోరు. నమ్మకం వున్నవారు మాత్రమే ఈ పుట్టుమచ్చల విషయంలోను ... వాటి ఫలితాలను తెలుసుకోవడంలోను ఆసక్తి చూపుతుంటారు.

శిరస్సు నుంచి పాదాల వరకూ గల పుట్టుమచ్చలు అవి వున్న ప్రదేశాన్నిబట్టి .. పరిమాణాన్నిబట్టి స్పష్టతనుబట్టి ఫలితాలను చూపుతుంటాయి. కొన్ని పుట్టుమచ్చలు ఆశాజనకంగా అనిపిస్తే మరికొన్ని పుట్టుమచ్చలు నిరాశపరుస్తూ వుంటాయి. ఈ నేపథ్యంలో ముక్కుకి కుడివైపున గల పుట్టుమచ్చ ధనలాభాన్ని సూచిస్తుందని చెప్పబడుతోంది. ఏదో ఒక రూపంగా ధనం కలిసివచ్చే అవకాశం ఈ పుట్టుమచ్చ కలిగినవారికి ఉంటుంది. అందువలన ఈ పుట్టుమచ్చను అదృష్టానికీ ధనలాభానికి సూచనగా చెబుతుంటారు.

ఇక మంచి ఫలితాలను ఇచ్చే ప్రదేశంలో పుట్టుమచ్చలు లేనంత మాత్రాన మానసికంగా కుంగిపోవలసిన పనిలేదు. సూర్యకిరణాలు అన్ని ప్రదేశాల్లో సమానంగా పరచుకున్నట్టుగానే, భగవంతుడి అనుగ్రహం అందరినీ సదా కాపాడుతూ వుంటుంది. ఆయన కరుణాకటాక్షాల కారణంగా ఉన్నతమైన జీవితం లభిస్తుంటుంది.

# కుజదోషం గలవారు ధరించవలసిన రుద్రాక్ష

భారతీయుల ఆధ్యాత్మిక జీవన విధానంలో రుద్రాక్షలు ప్రధానమైన పాత్రను పోషిస్తూ వస్తున్నాయి. రుద్రుడి కన్నీటి బిందువులే రుద్రాక్షలుగా ఆవిర్భవించాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి రుద్రాక్షలను ధరించడం వలన పుణ్య క్షేత్రాల్లో స్నానాలు ... యజ్ఞయాగాదులు దానధర్మాలు చేసిన ఫలితం దక్కుతుందని చెప్పబడుతోంది. రుద్రాక్షలో ఒక నిలువు గీత నుంచి మరో నిలువు గీత వరకూ గల భాగాన్ని ఒక ముఖంగా చెబుతుంటారు.ఇలా ఒకే రుద్రాక్షలో ఒకటి నుంచి 21 ముఖాలు గలవి ... 32 ముఖాలు గలవి కూడా వుంటాయి. కానీ అవి మరింతగా అరుదుగా లభిస్తూ వుంటాయి. ఒకటి నుంచి 14 ముఖాల వరకూ గలవి మాత్రమే ఎక్కువగా లభిస్తూ వుంటాయి. ఇక వీటిలోనూ కొన్ని అరుదుగా మాత్రమే దొరికేవి లేకపోలేదు. ఒక్కో రుద్రాక్ష ఒక్కో ప్రత్యేకతను ... విశిష్టతను కలిగి వుంటుంది. వివిధ దోషాలతో బాధపడేవాళ్లు ఆ దోషాలను నివారించే రుద్రాక్షలను గురించి తెలుసుకుని ఆయా రుద్రాక్షలను ధరిస్తూ వుంటారు. వాటి కారణంగా మంచి ఫలితాన్ని పొందుతుంటారు.ఈ నేపథ్యంలో కుజదోషం విషయంలో సాయపడే రుద్రాక్షను గురించి కూడా తెలుసుకోవలసి వుంటుంది. జీవితంలో వివాహమనేది ఒక ప్రధానమైన ఘట్టానికి తెరతీస్తుంది. అలాంటి వివాహానికి 'కుజదోషం' అడ్డుపడుతూ వుంటుంది. దాంతో ఇటు యువకులు ... అటు యువతులు వివాహం విషయంలో ఆలస్యమై మానసిక ఆందోళనకి లోనవుతుంటారు. ఇలా కుజదోషం కారణంగా ఇబ్బంది పడేవాళ్లు 'త్రిముఖ రుద్రాక్ష'ను ధరించవలసి వుంటుంది.త్రిమూర్తులకు ప్రతీకగా కనిపించే ఈ రుద్రాక్ష కుజగ్రహంతో సంబంధాన్ని కలిగి వుంటుంది. అందువలన ఇది ధరించిన వారిపై కుజ గ్రహ ప్రభావం తక్కువగా వుంటుంది. ఈ రుద్రాక్ష ధరించడానికి ముందు ఆవుపాలతో శుద్ధి చేయాలి. ఆ తరువాత దానికి రుద్రాభిషేకం చేయించి సోమవారం రోజున ధరించాలి. ఈ రుద్రాక్షను ధరించి అపవిత్రమైన ప్రదేశాలకు ... మైల ప్రదేశాలకు వెళ్లకూడదు. ఈ విధమైన నియమ నిష్ఠలను పాటించడం వలన కుజుడి అనుగ్రహాన్ని సంపాదించుకోవచ్చు. ఫలితంగా కుజదోషం నుంచి బయటపడి ఆశించిన ప్రయోజనాన్ని పొందవచ్చు.

# ఆర్థ్రయిటిస్‌కు విరుగుడు

ప్రివెన్షన్ ఈజ్ బెటర్ ద్యాన్ క్యూర్' అనే మాట ఆర్థ్రయిటిస్‌కూ వర్తిస్తుంది. యోగాభ్యాసం ఎంత చిన్న వయసులో మొదలుపెడితే

ప్రివెన్షన్ ఈజ్ బెటర్ ద్యాన్ క్యూర్' అనే మాట ఆర్థ్రయిటిస్‌కూ వర్తిస్తుంది. యోగాభ్యాసం ఎంత చిన్న వయసులో మొదలుపెడితే, ఆర్థ్రయిటిస్‌ను అంత సమర్థంగా నియంత్రించుకోవచ్చు. ఆర్థ్రయిటిస్‌ను అరికట్టే యోగాసనాలు ఇవే!

**నమస్థితి/తాడాసనం**నిటారుగా నిలబడి, చేతులు పైకి లేపి, అరచేతులు ఆనించాలి. ఇలా నిలబడినప్పుడు శరీర బరువు రెండు కాళ్ల మీద సమంగా పడేలా చూసుకోవాలి. భుజాలను వదులుగా ఉంచి, పొత్తికడుపును బిగించాలి. ఈ భంగిమలో నిలబడి 8 నుంచి 10 సార్లు శ్వాస పీల్చుకుని వదలాలి.

**పశ్చిమోత్తనాసనం**నేల మీద కూర్చుని, కాళ్లను ముందుకు చాపాలి. ఇలా కూర్చున్నప్పుడు మోకాళ్లు స్వల్పంగా వంగేలా చూసుకోవాలి. వెన్నును నిటారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు వంగి, మేచేతులు నేలకు తగిలేలా ఉంచి, రెండు చేతులతో కాలి వేళ్లను దగ్గరకు లాగాలి. ఈ భంగిమలో తలను మోకాళ్లకు ఆనించాలి. ముందుకు వంగేటప్పుడు శ్వాసను వదులుతూ, పైకి లేచేటప్పుడు శ్వాస పీల్చుకోవాలి.

**ధనుర్వాసనం**బోర్లా పడుకుని, మోకాళ్లను వెనక్కి మడవాలి. తర్వాత రెండు చేతులతో కాలి గిలకలను పట్టుకోవాలి. చేతులు, కాళ్లను సాధ్యమైనంత పైకి లేపాలి. ఈ భంగిమలో తలను పైకి లేపి పైకి చూస్తూ ఉండాలి.

**ప్రాణాయామ/కపాలభాతి**కపాలం అంటే 'పుర్రె', భాతి అంటే 'కాంతి' అని సంస్కృత అర్థం. సుఖాసనం, అర్థ పద్మాసనం లేదా పద్మాసనం... ఇలా ఏదైనా సౌకర్యవంతమైన భంగిమలో కూర్చోవాలి. ఈ భంగిమలో కళ్లు మూసుకుని, వెన్ను నిటారుగా ఉంచి, అరచేతులు మోకాళ్ల మీద ఉంచాలి. తర్వాత



నెమ్మదిగా శ్వాస పీల్చుకుని, పొట్టను లోపలికి లాక్కుంటూ శ్వాసను పూర్తిగా బయటకు వదలాలి.

**జల ధ్యానం**ఇదొక జల సంబంధ ధ్యానం. ఈ ధ్యానంలో భాగంగా 'నీరు నాకు మేలైనది, పవిత్రమైనది' అని మనసులో స్మరించుకోవాలి. ఇలా స్మరించి నీళ్లు తాగడం వల్ల శరీర శుద్ధి జరిగి, నీటికున్న అపూర్వమైన శక్తి శరీరానికి అందుతుంది. ఈ ధ్యానం కోసం ప్రశాంతమైన ప్రదేశంలో కూర్చోవాలి.

యోగాసనాలు శరీరాన్నీ, ధ్యానం మనసునీ నియంత్రించి, జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి. సాధారణ చికిత్సకు లొంగని కొన్ని వ్యాధులు యోగాభ్యాసంతో అదుపులోకొస్తున్నట్టు పలు పరిశోధనల్లో రుజువైంది.

**యాంగ్జయిటీ, డిప్రెషన్**

ఒత్తిడికి లోనయినప్పుడు శరీరంలో జరిగే మార్పులను నియంత్రించటం ద్వారా ఆ ప్రభావం శరీరంపై పడకుండా కాపాడటంలో యోగా సమర్థనీయమైనది. యోగా వల్ల స్ట్రెస్ రెస్పాన్స్ సిస్టమ్ పనితీరు క్రమబద్ధమై రక్తపోటు తగ్గటం, గుండె స్థిరంగా కొట్టుకోవటం, శ్వాస మెరుగవటంలాంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటి వల్ల ఎలాంటి మందులతో పనిలేకుండానే ఆందోళన, డిప్రెషన్‌లాంటి మానసిక రుగ్మతలు యోగాతో అదుపులోకొస్తాయి.

**జ్ఞాపకశక్తి, ఏకాగ్రత**జీవితంలో ఎదురయ్యే ఒడిదొడుకులు, మానసిక ఒత్తిడులు దైనందిన జీవితంలో చేసే చిన్న చిన్న పనుల మీద ఏకాగ్రత లోపించటానికి కారణమవుతూ ఉంటాయి. ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో తెలియక సతమతమవుతూ ఉంటాం. యోగా మనసులోని గజిబిజి ఆలోచనలను పారదోలి పంచేంద్రియాలకు సాంత్వన అందిస్తుంది. మెదడులోని నిరంతర గందరగోళాన్ని వదిలించి ధ్యాసను మళ్లిస్తే ఏకాగ్రత కుదరటంతోపాటు జ్ఞాపకశక్తి మెరుగవుతుందని స్వానుభవంలో తెలుస్తుంది. ఇది యోగాతోనే సాధ్యపడుతుంది.

**ఎముకలు, కండరాలు**యోగాసనాల ద్వారా కండరాలు, ఎముకలు, కీళ్లు వాటి పూర్తి సామర్థ్యానికి తగ్గట్టు వాడే వీలుంటుంది. యోగాసనాల వల్ల కీళ్ల మధ్య ఉండే మెత్తని మృదులాస్థి సాగి, దగ్గరవుతూ ఉంటుంది. ఇలా యోగాలో జరగటం వల్ల కార్టిలేజ్‌కు కొత్త పోషకాలు అంది,, కదలికలకు అనుగుణంగా కీళ్లు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా వంగగలుగుతాయి. ఫలితంగా మృదులాస్థి క్షీణించి కీళ్లు అరిగిపోవటమనే సమస్య తలెత్తదు.

**వెన్ను పటిష్టం...** వెన్నుపూసల మధ్య ఉండే స్పైనల్ డిస్క్‌లు దగ్గరవుతూ, దూరమవుతూ నాడులకు తగిన చేతననందిస్తాయి. యోగాసనాల్లోని ముందుకు, వెనక్కు వంగే, మెలితిరిగే భంగిమల వల్ల వెన్నుపూసల మధ్య ఫ్లెక్సిబిలిటీ మెరుగై, శరీర పటుత్వం సమకూరుతుంది.

**రోగనిరోధక శక్తి**వివిధ యోగాసనాల ద్వారా కండరాలను సాగదీయటం వల్ల లింఫ్ గ్రంథుల స్రావాలు పెరుగుతాయి. ఇమ్యూన్ సెల్స్‌తో నిండి ఉండే ఈ స్రావాల విడుదలతో ఇన్‌ఫెక్షన్‌తో పోరాడే గుణం, క్యాన్సర్ కణాల నాశనం, కణాల పనివల్ల విడుదలయ్యే వ్యర్థాల విసర్జనలు జరుగుతాయి. ఫలితంగా రోగనిరోధక శక్తి మెరుగవుతుంది.

**మధుమేహం**కార్టిసోల్, అడ్రినలిన్ హార్మోన్ స్రావాలను నియంత్రించటం, బరువు తగ్గించటం, ఇన్సులిన్‌కు స్పందించే గుణాన్ని పెంచటం ద్వారా యోగా సాధన చేసే మధుమేహుల చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటుంది. ఫలితంగా మధుమేహంతో లింక్ అయి ఉండే గుండె పోటు, కిడ్నీ ఫెయిల్యూర్ లాంటి ప్రాణాంతక పరిస్థితులు తలెత్తవు.

**నాడీ వ్యవస్థ**యోగాతో నాడుల పనితీరును మెరుగుపరచుకోవచ్చు. రాత్రుళ్లు నిద్ర పట్టనప్పుడు రిలాక్సేషన్ కోసం, మనసును స్వాధీనంలో ఉంచుకోవటం కోసం కూడా యోగాభ్యాసాన్ని సాధన చేయొచ్చు.

**యోగా భంగిమలు - ప్రభావాలు**

యోగా భంగిమల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే!

**భరద్వాజాసనం:** ఈ ఆసనంతో వెన్నెముక, కటి కండరాలు, ఎముకలు బలపడతాయి.

**సేతుబంధనం:** మెదడును నెమ్మదించి, అలసిన కాళ్లకు ఉపశమనమిస్తాయి.

**మార్జర్యాసనం:** వెన్ను, ఉదరంలోని అవయవాలు మర్దన అవుతాయి.

**అథోముఖ శవాసనం:** పూర్తి శరీరం ఉల్లాసభరితమవుతుంది.

**అగ్నిస్తంభాసనం:** సయాటిక్ నరంతో సంబంధమున్న పిరుదుల కండరాలు స్ట్రెచ్ అవుతాయి.

**అర్థ మత్స్యేంద్రాసనం:** వెన్నును బలపరిచి, ఆకలిని పెంచే అవయవాలను ప్రేరేపిస్తుంది.

**అర్ధచంద్రాసనం:** కాళ్లు, మడమలు బలపడతాయి.

**ధనురాసనం:** నడుము కింది భాగం, చేతులు శక్తివంతమవుతాయి.

**హలాసనం:** బడలిక వదిలి మంచి నిద్ర పడుతుంది.

**సుఖాసనం:** రుతుస్రావ నొప్పిని నివారిస్తుంది. ఆందోళనను తగ్గిస్తుంది.

# ప్రాణాయామాలను ఎలా చేయాలంటే...!

ప్రాణాయామాల్లో దేన్ని ఎంచుకున్నా దక్కే ఫలితం ఒక్కటే! కాబట్టి ఎవరికి వారు అనువైన ప్రాణాయామాన్ని ఎంచుకుని నిష్ఠగా సాధన చేయవచ్చు. ప్రధానమైన నాలుగు ప్రాణాయామాలను ఎలా చేయాలంటే...

భస్త్రిక: పద్మాసనంలో కూర్చుని, బలంగా ఊపిరి పీల్చుకోవాలి. ఇలా చేస్తున్నప్పుడు, గాలి నాసికా రంధ్రాల గుండా ఊపిరితిత్తుల్లోకి చేరుకుంటున్న భావనను అనుభవించాలి. డయాఫ్రమ్ కిందకు కదిలి, గాలితో నిండిన పొట్ట ఎత్తు పెరిగిన అనుభవానికి లోనవ్వాలి. తర్వాత గాలి పీల్చుకోడానికి పట్టిన సమయంలో సగం సమయంలోనే గాలిని బయటకు వదలాలి. ఇలా చేస్తున్నప్పుడు డయాఫ్రమ్ పైకి కదిలి, కడుపు లోపలకి వెళ్తున్నట్టు, ఊపిరితిత్తులు కుంచించుకుపోతున్నట్టు గ్రహించాలి. ఇలా భస్త్రిక ప్రాణాయామాన్ని ఐదు సార్లు చేయాలి.

**కపాలభాతి:** పద్మాసనంలో కూర్చుని, గాలిని నెమ్మదిగా లోపలికి పీల్చుకోవాలి. గాలిని బయటకు వదిలే సమయంలోపొట్టలోని కండరాలను వేగంగా కదలిస్తూ, శబ్దంతో గాలిని బయటకు వదలాలి. గాలిని బయటకు వేగంగా వదలాలి. బలవంతంగా వదలకూడదు. ఇలా పది సార్లు చేయాలి. అలవాటు పడిన తర్వాత 20 సార్ల వరకూ కపాలభాతి ప్రాణాయామం సాధన చేయవచ్చు.

**అనులోమ విలోమ:** ఒకసారికి ఒక నాశికా రంధ్రాన్ని మాత్రమే ఉపయోగించే ప్రాణాయామమిది. పద్మాసనంలో కూర్చుని, కళ్లు మూసుకోవాలి. తర్వాత ఎడమ నాశికా రంధ్రాన్ని ఎడమ ఎడమ బొటనవేలితో మూసి ఉంచి, కుడి నాశికా రంధ్రం ద్వారా నెమ్మదిగా గాలి పీల్చుకోవాలి. ఇలా పీల్చుకుంటున్నప్పుడు ఊపిరితిత్తులు, ఉదరం, డయాఫ్రమ్‌లలో గాలి నిండిన భావనకు లోనవ్వాలి. తర్వాత శ్వాస బిగబట్టి, బొటనవేలిని తొలగించి, మధ్యవేలు, ఉంగరపు వేలితో కుడి నాశికా రంధ్రాన్ని మూయాలి. తర్వాత నెమ్మదిగా ఎడమ నాశికా రంధ్రం ద్వారా శ్వాస వదలాలి. ఇలా నాశికా రంధ్రాలను మారుస్తూ ఐదు సార్లు అనులోమ విలోమ ప్రాణాయామం సాధన చేయాలి.



**బాహ్య:** రెండు నాశికా రంధ్రాల గుండా గాలి పీల్చుకుంటూ, ఊపిరితిత్తులు, డయాఫ్రమ్, ఉదరంలో గాలి నిండిన భావనకు లోనవ్వాలి. తర్వాత కపాలభాతి మాదిరిగా వేగంగా గాలిని వదలాలి. ఇలా చేస్తున్నప్పుడు, తల వంచి, చుబుకాన్ని ఛాతీకి ఆనించాలి. ఉదరం సాధ్యమైనంతగా వెన్నుకు దగ్గరకు లాగాలి. ఈ భంగిమలో కొద్దిసేపు ఊపిరి బిగబట్టి ఉంచి, తలను పైకి లేపుతూ, శ్వాస తీసుకోవాలి. ఇలా 5 నుంచి 8 సార్లు బాహ్య ప్రాణాయామం సాధన చేయాలి.

# 81 వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జీవీఎంసీ జోన్ పరిధిలోని 81 వ వార్డు పాత 19 వ వార్డులో అనకాపల్లి జిల్లా కార్యదర్శి మల్ల గణేష్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చంద్రబాబు 100 రోజులు పాలనపై ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మహిళలకు కరపత్రాన్ని అందించి వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్ని ప్రజలకు వివరిస్తూ అభిప్రాయ సేకరణ నిర్వహించామని గణేష్ తెలిపారు.ప్రతి నెల ఇంటి వద్దకే పెన్షన్ సకాలంలో అందుతుందా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ పథకాలు త్వరలో దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు అవుతుందని మహిళలకు వివరించారు. మల్ల మోహన్, బొడ్డేడ రామలింగస్వామి ,తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల 196వ ఊంజల సేవ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెంలో ఉన్న శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల 196వ ఉంజల్ సేవ కార్యక్రమం శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. కార్యక్రమమ%శీ% దేవాలయ అర్చకులు.అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి,శేషు, సాయి , వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో పాల్గొన్న స్వీట్ స్విమ్మింగ్ ఫ్రెండ్స్ కుటుంబ సభ్యులు, అళ్ల సూరిబాబు, కొణతాల కోటేశ్వరరావు దంపతులు తదితరులు పాల్గొన్నారు. ఊంజల సేవా సందర్భంగా ఆలయం నిర్వహకులు ఏర్పాటు చేసిన కోలాటాలు కీర్తనలు భక్తులు ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంతకం శెట్టి సుజాత పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# అనుమతులు లేకుండా బాణాసంచా చేసినా, అమ్మినా కఠిన చర్యలు



అరకులోయ, (విశాఖ సమాచారమ్): అరకు వేలి సిఐ హిమగిరి గారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్ధార్ ఐపీఎస్ ఆదేశాలు మేరకు అరకు సర్కిల్ పరిధిలోగల అనంతగిరి, అరకు వ్యాలీ,మరియు డుంబ్రిగుడ మండలాల్లో ఎవరైనా ఎటువంటి అనుమతులు లేకుండా మందు గుండు సామాగ్రి తయారు చేయడం గాని లేదా కలిగి ఉండడం గాని ఎటువంటి లైసెన్సు లేకుండా నిల్వచేసిన, అనుమతి లేకుండా అమ్మకాలు చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్.హిమగిరి తెలియజేశారు.

# "వాసుపల్లి"చే అన్నదానానికి రూ.20వేలు విరాళం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక పూజ మహోత్సవాలు పురస్కరించుకొని 27వ వార్డు దొండపర్తి ప్రాంతంలో చేపట్టనున్న అన్నదాన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 20,000 లు అందజేశారు. శనివారం ఉదయం ఆశీలమెట్ట దక్షణ వైసిపి కార్యాలయంలో ఆ విరాళాన్ని క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ జాన్ వెస్లీ చేతుల మీదు గా కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు ఈ కార్యక్రమానికైనా ముందుండి సహాయ సహకారాలు అందించే వాసుపల్లి గణేష్ కుమార్ కు కమిటీ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ వైసిపి నాయకులు రవీంద్ర భరత్, గనగళ్ల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం

## కార్పొరేటర్ చిన్న తల్లి నీలబాబు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక 84వ వార్డులో 2 వ రోజు సాలాపువానిపాలెం సిరసపల్లి కొత్తూరు నరసింగరావుపేట కొండ కొప్పాక గ్రామాల్లో చంద్రబాబు100 రోజుల పాలనపై ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని కార్పొరేటర్ మాదంశెట్టి చిన్న తల్లి నీలబాబు గ్రామాల్లో పర్యటించి కూటమి ప్రభుత్వం పనితీరుపై ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని అన్నారు. వచ్చే అక్టోబర్ నెల నుండి వితంతు పెన్షన్స్ ఖాళీ స్థలంలో ఇళ్ల స్థలాల లోన్లు దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయడం జరుగుతుందని చినతల్లి నీలబాబు అన్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3000 రూపాయలు పెన్షన్ 4000 రూపాయలు చేసి లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం నింపిందని దివ్యాంగుల 3000 రూపాయల పెన్షన్ ఒకే పర్యాయం 6000 గా చేసి వారి కుటుంబాల్లో కూడా సంతోషాన్ని నింపిందనీ అన్నారు. లక్షలాది మందికి ఎన్టీఆర్ పేరుతో అన్నా క్యాంటీన్లో ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం పెట్టడం ద్వారా మధ్యతరగతి ప్రజల్లో ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారని నీలబాబు అన్నారు.గత ప్రభుత్వంలో కొనుగోలు చేసిన ధాన్యానికి 1674 కోట్ల రూపాయలు రైతాంగానికి కూటమి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. యువతకు నిరుద్యోగ నిర్మూలనకు మెగా డీఎస్సీ 16 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని కార్పొరేటర్ చినతల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాలాపు మోహన్ సాలాపు రమణ సిరసపల్లి రాజు గవర సురేష్ కసిరెడ్డి సత్యనారాయణ చేబోలు దుర్గాప్రసాద్ బోయిన మురళి వానపల్లి బాబురావు గిరి తదితరులు పాల్గొన్నారు.

# 29 వార్డ్ లో "ఇది మంచి ప్రభుత్వం" : ఎమ్మెల్యే వంశీకృష్ణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 29 వార్డ్ దండు బజార్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో గౌరవ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు కలిగిన లబ్ధిని అదేవిధంగా రాబోయే రోజులలో జరిగే అభివృద్ధి పై పలు అంశాలను ప్రజలకు వివరించారు. 100 రోజులలో ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచిన సిఎం, డిప్యూటీ సిఎంకి ధన్య వాదాలు తెలిపారు. సంక్షోభం లో ఉన్న ప్పటికీ అభివృద్ధి లో ముందుకు వెళ్తున్నామని అన్నారు. అనంతరం ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి కరపత్రాలను అందజేశారు. రానున్న కాలంలో దక్షిణ నియోజకవర్గంలో చేపట్టబోయే అభి వృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అనంతరం విజయవాడ లో వరద బాధితులకు సహాయ సహకారాలు అందించిన ప్రభుత్వ సిబ్బందిని సన్మానించారు. అన్న క్యాంటీన్లు ప్రారంభం, ఉద్యోగస్తులకు జీతాలు, ఉపాధ్యాయ పోస్టులు భర్తీ ,పంచాయతీ అభివృద్ధి వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అతి తక్కువ కాలంలో చేపట్టిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సౌత్ ఇంచార్జ్ సుధాకర్, జోనల్ కమిషనర్ నాయుడు, జనసేన పార్టీ సౌత్ ఇంచార్జ్ శివప్రసాద్ రెడ్డి, బిజెపి నాయకులు రామ్ కుమార్, స్థానిక కార్పొరేటర్ నారాయణ, మాజీ కార్పొరేటర్ అనురాధ, కూటమి వార్డు అధ్యక్షులు గణేష్, శ్రావణ్, శేఖర్, ఏపిడి పుణ్యవతి, టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తాళ్లూరి మృతికి పలువురి సంతాపం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సాయిరాం పార్లర్ అధినేత, హోటల్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లూరి సత్యనారాయణ మృతి తీరనిలోటు అని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. శనివారం తాళ్లూరి సత్యనారాయణ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ తాళ్లూరి సత్యనారాయణ కృషితో సాయిరాం పార్లర్ విశాఖలో ఎంతో ప్రత్యేకత చాటుకుందన్నారు. విశాఖ ప్రజల ఆదరాభిమానాలు పొంది, మంచి వ్యక్తిత్వం కలిగి ఎప్పుడు నవ్వుతూ పలకరించే తాళ్లూరు సత్యనారాయణ మరణం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఏడుగుళ్ళ ప్రాంతంలో పక్కా గృహాలు నిర్మించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక 32 వ వార్డులో గల ఏడుగుళ్ళ ప్రాంత నివాసితులకు పక్కా గృహాలు నిర్మించాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు కోరారు.

ఆయన జీవీఎంసీ కమిషనర్ శనివారం నాడు కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.

సందర్భంగా డాక్టర్ కందుల నాగ రాజు మాట్లాడుతూ 75 ఏళ్ల నుంచి విశాఖలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోని ఆ ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని అభ్యర్థించారు. నగరం ఎంతగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతం మాత్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

తప్పకుండా జీవీఎంసీ కమిషనర్ ఈ సమస్యపై దృష్టి సారించి వారికి న్యాయం చేయాలని కోరారు.

అలాగే నేరెళ్ల కోనేరు చుట్టుపక్క ప్రాంతాలలో సుమారు 5000 మంది నివసిస్తున్నారని వారికి ఎటువంటి కళ్యాణ మండపం కానీ లేదా ప్లే గ్రౌండ్ కానీ లేదని చెప్పారు.

నేరెళ్ల కోనేరు సమీపంలో గల సిపిఐ ఆఫీస్ వద్ద ఉన్న ప్రాంతంలో ఈ రెండు నిర్మాణాలు చేపట్టేందుకు కమిషనర్ సహకరించాలని వెల్లడించారు.

కమిషనర్ తప్పకుండా తమ అభ్యర్థులకు సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డాక్టర్ కందుల నాగరాజు కోరారు.

# పోలీసు సిబ్బంది సమస్యలకు పోలీస్ గ్రీవెన్స్ డే



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పోలీసుశాఖలో వివిధ హోదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికి జిల్లా ఎస్పీ ఎం.దీపిక తన కార్యాలయంలో "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ - పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. "పోలీస్ గ్రీవెన్స్ డే" నిర్వహించుటలో భాగంగా సిబ్బంది వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించి, అర్హమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# దీపావళి నుండీ మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కశింకోటలో 100రోజుల కూటమి ప్రభుత్వ పాలన పూర్తయిన సంధర్భంగా నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలోలి ముఖ్య అతిథులుగా అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ , శాసనమండలి మాజీ సభ్యుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు , లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ ,బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపు రెడ్డి పరమేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కశింకోటలో ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను పంపిణీ చేసి, కూటమి ప్రభుత్వం 100రోజులలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.రాష్ట్రం ఆర్థికంగా అప్పులలో ఉన్నా ప్రజలకు సంక్షేమ , అభివృద్ధి పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ దే అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు పాల్గొన్నారు.

# "ఇది మంచి ప్రభుత్వం"



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 20 వ వార్డు పరిధి లో పెద్దవాల్తేర్, చిన్నవాల్తేర్ పరిసర ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సంక్షోభం లో సంక్షేమం అందించి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న పరిపాలన గురించి వార్డు అధ్యక్షులు బైరెడ్డి పోతన్న రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం హయం లో మెగా డిఎస్సి తో 16,437 ఉపాధ్యాయ పోస్టు లు భర్తీ, 175 అన్నా కాంటీన్ లి పునఃప్రారంభం, 65.18 లక్షల మందికి ఒకే రోజు పెన్షన్లు పంపిణీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడం, ప్రతీ నెలా ఒకటవ తారీఖున ఉద్యోగస్తులకు జీతాలు, అన్నదాత ను ఆదుకొనుట, పంచాయితీ ల అభివృద్ధి జరిగాయి. ఇంకా రానున్న రోజుల్లో పలు కార్యక్రమాలు చేపట్టనున్నారని కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బైరెడ్డి పోతన్న రెడ్డి, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీధి లైట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 5వ వార్డ్ పరిధిలో వీధిలైట్లు లేక, వెలగక ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని,నగర శివారు ప్రాంతాలు అయిన కొండవాలు ప్రాంతాలలో చాలా చోట్ల కరెంట్ స్తంబాలకు వీధి దీపాలు లేక ప్రజలు రాత్రి సమయాల్లో చాలా అవస్థలు పడుతున్నారుని,కొత్త విద్యుత్ స్తంభాలకు వార్డు మొత్తంగా దాదాపు 70వాట్స్ లైట్లు: 80, 40వాట్స్ లైట్లు: 30,20 వాట్స్ లైట్లు:200 అమర్చవలసి ఉందని వివరించారు. సంబంధిత అధికారులను ఆదేశించి త్వరితగతిన వీధి దీపాలు మంజూరు చేసి ప్రతీ స్తంభానికి వీధి దీపాలు అమర్చే విధంగా చర్యలు చేపట్టగలరని జీవీఎంసీ కమిషనర్ పి సంపత్ కుమార్ ను కార్పొరేటర్ మొల్లి హేమలత కోరారు.మరియు పి.పి-1,పి.పి-2,ఎన్.టి.ఆర్ హుద్ హుద్ కాలనీ, మారికవలస జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్. కాలనీ,వై.ఎస్.ఆర్.కాలనీ, రాజీవ్ గృహకల్ప కానీలలోని ప్రధాన కూడళ్లలో ప్రజల రాకపోకలకు అనువుగా 5 రింగ్ పోల్ విద్యుత్ స్తంబాలు ఏర్పాటుకు సహకరించి 5వ వార్డు అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.

# 28న మన ఇల్లు - మన గౌరవం పేరుతో ప్రత్యేక సదస్సులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్, గ్రామీణ పథకంలో లబ్ధిదారులను చైతన్య పరుస్తూ సెప్టెంబర్ 28వ తేదీన ఆయా లేఅవుట్ల పరిధిలో మన ఇల్లు - మన గౌవరం పేరుతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం జీవీఎంసీ మీటింగు హాలులో జరిగిన మన ఇల్లు - మన గౌరవం ప్రాథమిక సమావేశంలో కార్యక్రమ షెడ్యూల్ ను వివరించారు. పీఎం ఆవాస్ యోజన 1.0లో భాగంగా రాష్ట్రంలో మంజూరైన వాటిలో లక్షల ఇళ్లను మార్చి 2025 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యానికి అనుగుణంగా అందరూ పని చేయాలన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 24 లేదా 25వ తేదీన లేవుట్ స్థాయి, గ్రామ స్థాయి అధికారులతో మండల, జోనల్ స్థాయి అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని సూచించారు. 26వ తేదీన గ్రామ స్థాయి అధికారులు లే అవుట్, కార్యదర్శి స్థాయి అధికారులతో, క్షేత్రస్థాయి సిబ్బంది, సెర్ప్ సిబ్బందితో సమావేశం పెట్టి ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసుకుంటూ ఈ నెల 28వ తేదీన అన్ని లేఅవుట్ల పరిధిలోని లబ్ధిదారులతో మన ఇల్లు - మన గౌరవం పేరుతో ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని చైతన్యం తీసుకురావాలని.. ఇళ్ల నిర్మాణాల ప్రగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ నిర్దేశించారు.

# కలెక్టరేట్లో ఘనంగా గురజాడ జయంతి ఉత్సవాలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో గురజాడ అప్పారావు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ నివాళులర్పించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గురజాడ అప్పారావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ ఈరోజు గురజాడ అప్పారావు గురించి మాట్లాడుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గురజాడ అప్పారావు వంటి మహానుభావుల రచనల ద్వారా సమాజంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. సమాజంలో వర్ణ వివక్ష రూపుమాపేందుకు గురజాడ అప్పారావు ఎన్నో రచనలు చేశారని, వాటిని ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు నాటకాలు మరియు పాటల రూపంలో ప్రదర్శించేవారని కలెక్టర్ తెలిపారు. భావితరాలకు అదే స్ఫూర్తిని మనందరం అందించాలని కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. పిల్లల భవిష్యత్తు కోసం కొంత సమయం కేటాయించి ఇటువంటి విషయాలపై అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, కలెక్టొరేట్ ఏఓ శ్రీనివాసరావు, డి ఎల్ డి ఓ మంజుల వాణి, డిపిఓ శిరీష, డి పి ఇ ఆర్ ఓ నాగలక్ష్మి, ఇతర అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తో పాటు కలెక్టరేట్లో గల అన్ని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురజాడ జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి



**విజయనగరం:** మహాకవి గురజాడ వెంకట అప్పారావు జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చి, ఆయన గొప్పదనాన్ని నేటి తరానికి తెలియజేయాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. ప్రతీ పాఠశాలలో గురజాడ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. నవయుగ వైతాళికులు గురజాడ 162వ జయంతోత్సవం కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ముందుగా కలెక్టరేట్‌లోని గురజాడ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కలెక్టరేట్ ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన గురజాడ ఫొటో ప్రదర్శనను తిలకించారు.

అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, గురజాడ రచనలు ఇప్పటికే పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయని, ఆ మహనీయుని జీవిత చరిత్ర కూడా చేర్చడం ద్వారా విద్యార్థులకు స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు. గొప్ప సామాజిక స్పృహతో రచనలు చేసిన గురజాడ పేరుతో స్ఫూర్తి అవార్డును ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాకు గురజాడ ఎంతో పేరు తెచ్చారని, ఆయన కవితను ప్రధాని మోడి సైతం ప్రస్తావించారని చెప్పారు. ఆయన రాసిన నాటకాలను పూర్తిగా ప్రదర్శించాల్సిన అవసరం ఉందని అన్నారు. గురజాడ రచనలను వెలుగులోకి తెచ్చి, అతని గొప్పదనాన్ని వివరించిన ప్రముఖ కవి వెలుగు రామినాయుడికి ఈ సందర్భంగా మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, గురజాడ రచనలు నిత్యనూతనమని, అందరికీ స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. గురజాడ స్ఫూర్తి మనందరికీ ఆదర్శం కావాలన్నారు. గురజాడ గౌరవాన్ని పెంచేలా మనందరం నడుచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. గురజాడ కన్యాశుల్కాన్ని పూర్తిస్థాయిలో ప్రదర్శనకు ఏర్పాటు చేస్తామన్నారు.

విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు మాట్లాడుతూ, మహాకవి గురజాడ చిరస్మరణీయులని పేర్కొన్నారు. ఆయన విజయనగరంలో నడయాడటం మనందరి పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఆ కాలంలోనే తన కన్యాశుల్కం నాటకం ద్వారా సమాజంలో మార్పు తెచ్చేందుకు గురజాడ కృషి చేశారని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్.. లాంటి గురజాడ కవితలు మనందరికీ శిరోధార్యమని పేర్కొన్నారు.

ప్రముఖ కవులు జిఎస్ చలం, చీకటి దివాకర్, గురజాడ కుటుంబీకులు ఇందిర, టిడిపి జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ గురజాడ గొప్పదనాన్ని కొనియాడారు. గురజాడ కుటుంబ సభ్యులు గురజాడ వెంకటేశ్వరప్రసాద్, ఇందిర, లలిత, శ్రీకర్, ప్రముఖ కవులు, కళాకారులు, వెలుగు రామినాయుడు, జిఎస్ చలం, చీకటి దివాకర్, ఎస్.కె.బాబు, ఈపు విజయకుమార్, ఇనుగంటి జానకి, బి.సూర్యలక్ష్మి, టి.అనిల్‌కుమార్ లను ఈ సందర్భంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా రమణకుమారి బృందం ప్రదర్శించిన స్వాగత నృత్యం, గురజాడ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పుత్తడిబొమ్మ పూర్ణమ్మ, దేశమును ప్రేమించుమన్నా, మహారాజా సంగీత నృత్య కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశమంటే మట్టికాదోయ్ సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతమూ అలరించాయి.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్, డిఆర్ఓ ఎస్డి అనిత, డిఐపిఆర్ఓ డి.రమేష్, డిటిఓ పిఎన్వీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, ఇతర అధికారులు, కవులు, కళాకారులు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు. కార్యక్రమానికి డివిజనల్ పిఆర్ఓ ఎస్.జానకమ్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## ఆర్టీసీ సిబ్బందిపై దాడికి పాల్పడితే కఠిన చర్యలు: టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్

ఆర్టీసీ సిబ్బందిపై దాడికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. కుషాయిగూడ డిపోకు చెందిన డ్రైవర్ గణేశ్‌పై ఇటీవల దాడి జరిగింది. తార్నాక ఆర్టీసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతనిని సజ్జనార్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. సంస్థ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మెరుగైన వైద్య సాయం అందించాలని వైద్యులను కోరారు.

అఫ్జల్ గంజ్ నుంచి ఘట్‌కేసర్ వైపునకు వెళ్తున్న మెట్రో బస్సులో గణేశ్ డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. నిన్న ఉస్మానియా యూనివర్సిటీ వై జంక్షన్ వద్ద కొంతమంది వ్యక్తులు అతనిపై దాడి చేశారు. ఆరుగురు వ్యక్తులు కలిసి గణేశ్‌ను తీవ్రంగా కొట్టారు. అపస్మారకస్థితిలోకి వెళ్లిన గణేశ్‌ను తార్నాక ఆర్టీసీ ఆసుపత్రిలో చేర్చి, చికిత్స అందిస్తున్నారు.

ఈ ఘటనపై సజ్జనార్ మాట్లాడుతూ... ఈ విషయంలో తమ సిబ్బంది తప్పు లేదని, బైక్‌లపై వచ్చిన వారు ఉద్దేశపూర్వకంగా దాడికి పాల్పడ్డారన్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేసిన వెంటనే హైదరాబాద్ కమిషనరేట్, ఓయూ పోలీసులు స్పందించారని తెలిపారు. దుండగులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తమ సిబ్బందిపై దాడి చేయడం బాధాకరమన్నారు. సిబ్బందిపై దాడికి పాల్పడితే యాజమాన్యం సహించదన్నారు.

# యువతకు నేరాలపై అవగాహన కార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలకోసం కోసం సెప్టెంబర్ 21న పార్వతీపురం పట్టణంలో గల గాయత్రీ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించిన అవగాహన సదస్సుకి పార్వతీపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీమతి అంకిత సురాన,ఐపిఎస్ ముఖ్యతిదిగా హాజరయ్యి వారందరికి ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల మరియు మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే అనర్థాలకోసం, రోడ్డు భద్రతా నియమాలు,మైనర్ డ్రైవింగ్ వళ్ళ కలిగే నష్టాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరం అంటే ఏమిటి , సైబర్ నేరాలపై ఉదాహరణగా వివరిస్తూ ప్రస్తుత ప్రపంచంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడానికి ఫేక్ లోన్ యాప్ ల ద్వారా, సామాజిక మాధ్యమాలలో లింక్ లను పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం , ఆన్లైన్లో జాబ్స్ ద్వారా, వర్క్ ఫ్రం హోం అంటూ ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చు అంటూ వివిధ రకాలుగా మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు కావున మీరు జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని త్వరగా డబ్బు సంపాదించుకోవాలనే అత్యాశకు వెళ్లి మోసపోవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తులకు మీ యొక్క బ్యాంక్ వివరాలు కానీ ఓ టి పి కానీ సి వి వి నంబర్స్ గాని పాస్వర్డ్ గానీ తెలియజేయకూడదని, ముఖ్యంగా మహిళలు మరియు విద్యార్థులు సామాజిక మాధ్యమాల్లో తమ యొక్క ఫొటోస్ ని పెట్టరాదని అపరిచితుల కు తమ వ్యక్తిగత వివరాలను తెలపరాదని కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.అంతేకాకుండా యువత మత్తుపదార్థాలకు బానిస కాకూడదని వాటివల్ల జీవితం నాశనం అవుతుందని తెలియజేసారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని, గంజాయి వాడకం వళ్ళ మెదడు అదీనంలో వుండదు దానివల్ల నేరాలకు పాల్పడి జీవితం నాశనం అవుతుందని, అలవాట్లుకు సరిపడే డబ్బులు లేక చిన్నచిన్న దొంగతనాలకు పాల్పడి నేరస్థులుగా మారుతున్నారన్నారు. నేరస్థులుగా మారిన వారిపై పోలీసు నిఘా ఉంటుందని, వారు ఏ ఉద్యోగంలో చేరినా, విదేశాలకు వెళ్ళాలనుకున్నా పోలీసు వెరిఫికేషనులో వారి నేరచరిత బయటపడుతుందని, తద్వారా ఉపాధి, అవకాశాలు కోల్పోతారన్నారు. అంతేకాకుడా, గంజాయి కేసుల్లో నిందితులుగా పట్టుబడితే 20 సం.లు వరకు జైలుశిక్ష పడే అవకాశం కూడా ఉందన్నారు. కావున, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని అలాగే మీ చుట్టుపక్కల తెలిసిన వ్యక్తులు గాని,స్నేహితులు గాని ఎవరైనా మత్తుపదర్థాలకు బానిస అయినట్టు తెలిసిన లేదా రవాణా,అమ్మకం, వినియోగం గురించి ఎటు వంటి సమాచారం వున్నా దగ్గరలో వున్న పోలీస్ స్టేషన్ లలో గాని లేదా 1972 కు గాని,100కు సమాచారం అందించాలని తెలియజేసారు. అలాగే మహిళల భద్రతకు సంబంధించి కొత్త చట్టాలలో ఎక్కువ ప్రాదాన్యత కల్పించారని, మహిళలకు సంబంధించిన నేరాలకు పాల్పడితే కటిన శిక్షలు వుంటాయి తెలియజేసారు. మైనర్ డ్రైవింగ్ వలన కలిగే నష్టాలు , ఆక్సిడెంట్ లు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు భద్రతా నియమాలు గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.నారాయణ రావు, కళాశాల ప్రిన్సిపల్ మణికుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కురుపాం"ఏకలవ్య" పాఠశాలలో పలు సమస్యలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కురుపాం"ఏకలవ్య" పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు.

ఈమేరకు గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

ఈసందర్భంగా రంజిత్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ కురుపాం "ఏకలవ్య" పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతీరుతో గిరిజన విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారని తెలిపారు.సక్రమంగా తరగతులు నిర్వహించడం లేదని విద్యా భోధన బాగోలేదని దాంతో గిరిజన విద్యార్థులు చదువులో వెనకబడిన పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

వేరే రాష్టాల వారు ,తెలుగు రాని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో ఇబ్బందులు తప్పడంలేదని వివరించారు.

రాష్ట్రంలో పరిధిలో ఉపాధ్యాయుల నియామకం చేయాలని కోరారు.

భోజనాలు కూడా విద్యార్థుల కంటే ఉపాధ్యాయులే ముందు తింటున్నారని ఇదేం చోద్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గదుల్లో ఫ్యాన్స్ కూడా లేవని తెలిపారు. తరగతి గదులకు తాలాలు చేస్తున్నారని ,అందుబాటులో ఉపాధ్యాయులు లేక స్టడీ అవర్స్ సక్రమంగా నిర్వహించడం లేదని వాపోయారు. ప్రిన్సిపాల్ భాధ్యత లేకుండా వ్య వహరిస్తున్నారని వివరించారు.

చదువులో సందేహాలు అడిగితే కొంత మంది ఉపాధ్యాయులు చేయి నులిపి కొడుతున్నారని అన్నారు.

ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిపి కమిటీ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సొంత భవనాలు పూర్తి చేయటానికి కొంత సమయం పడుతుందని తెలిపారు.ఈరోజే ఫ్యాన్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# పర్యాటక దినోత్సవ నిర్వహణపై చర్చ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ నిర్వహణపై శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. వేడుకలు పర్యావరణ హితంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పర్యాటక, సాంస్కృతిక, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు ఉండాలని ఆయన చెప్పారు. సవర కళాకండాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాలని అందులో నాణ్యమైన ఆహారం అందించాలని ఆయన అన్నారు. పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఆహార పదార్థాలను తయారు చేయాలనీ ఆయన చెప్పారు.

ఆడాలి వ్యూ పాయింట్ కు వాహనాలు రాకపోకలు, వాటి పార్కింగ్ పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఎటువంటి పరిస్థితుల్లో మలుపుల వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని, అడలి వ్యూ పాయింట్ పక్కాగా కనిపించాలని ఆయన సూచించారు. క్యూఆర్ కోడ్ ఒకటి తయారు చేయాలని తద్వారా అడవి వ్యూ పాయింట్ తెలియడంతో పాటు అచ్చట వసతులు కోసం పూర్తి వివరాలు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అందులో థింసా నృత్యం ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆడాలి వ్యూ పాయింట్ ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని, మధ్యాహ్నం 3 గంటలకు ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో ప్రపంచ పర్యాటక ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, సభతో పాటు వివిధ స్టాల్సును ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

ఈ సమావేశంలో పార్వతీపురం ఇన్ ఛార్జ్ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఎ ఇన్ ఛార్జ్ ప్రాజెక్టు అధికారి ఎస్ యశ్వంత్ కుమార్ రెడ్డి, పర్యాటక అధికారి ఎన్ నారాయణరావు, సీతంపేట ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జి చినబాబు, గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారి అన్నాదొర, కార్యనిర్వాహక ఇంజినీర్ సింహాచలం, జిల్లా విద్యా శాఖ అధికారి జి పగడాలమ్మ, సమన్వయ అధికారి సతీష్, ఆడాలి వ్యూ పాయింట్ ప్రతినిధి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు ఆవరణను శుభ్రం చేశారు. స్టేషన్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి చెత్తను పూడ్చారు. స్టేషన్ ను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

# 51వ వార్డులో అన్న సంతర్పణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జై భీమ్ అసోసియేషన్ అంబేద్కర్ కాలనీ వారి ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి 51వ వార్డ్ కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆ యొక్కఅన్నసంతర్పణ కార్యక్రమాని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సారిక నూక రాజు, శ్యామ్, క్రాంతి,వెంకటరమణ,ఏర్ని బాబు,కేతిముర్తి రామ రావు, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ పరిసరాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్వచ్ఛత హీ సేవ - 2024 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి కలెక్టర్ కార్యాలయ పరిసరాల్లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. శనివారం ఉదయం స్వచ్ఛత హీ సేవ సమైక్యతా కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిసరాల్లోని చెత్తను తొలగించి అధికారులు మరియు సిబ్బంది అందరిలో స్ఫూర్తిని నింపారు. పిచ్చి మొక్కలు, గడ్డి, ప్లాస్టిక్ కవర్లు, గాజుపెంకులను తొలగించి చెత్త తొట్టెలో వేశారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రతి గ్రామంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు అమలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెలలో ఒక రోజు కలెక్టరేట్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిద్దామని అధికారులను సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు డిఆర్ఓ బి.దయానిధి, సిపిఓ రామారావు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, డి ఎల్ డి ఓ మంజుల వాణి, డిపిఓ శిరీష, ఇతర అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తో పాటు కలెక్టరేట్లో గల అన్ని కార్యాలయాల సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వామ్యై కలెక్టరేట్ పరిసరాలను శుభ్రం చేశారు.

# ఫిజియో థెరపిస్ట్ పోస్టుల భర్తీకి ధరఖాస్తులు ఆహ్వానం

**పాడేరు:** జిల్లాలోని పలు మండలాలలో ఉన్న భవిత కేంద్రాలలో ఖాళీగా ఉన్న ఏడు ఫిజియో థెరపిస్ట్ పోస్టులను భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త పి. బ్రహ్మాజీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన ఫిజియో థెరపిస్ట్ నెలకు 12 క్యాంపులు నిర్వహించాలని, క్యాంపుకు వెయ్యి రూపాయలు చొప్పున నెలకు రూ.12 వేలు పారితోషికంగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఇంటర్మీడియట్ తో పాటు బ్యాచిలర్ డిగ్రీ/మాస్టర్ డిగ్రీ, ఫిజియోథెరపి నందు (బిపిటి/ఎంపిటి) గుర్తింపు పొందిన సంస్థ, విశ్వవిద్యాలయం నుండి పొంది ఉండాలన్నారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు నేటి నుండి ఈ నెల25వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోగా పాడేరు పిఎంఆర్సి భవనంలో గల సమగ్ర శిక్ష కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

# వరద బాధితుల సహాయంలో యువకుల చొరవ రూ.40 వేలు విరాళాలు సేకరించిన కొట్టాం గ్రామ యువత



**విజయనగరం:** వరద బాధితుల పరిస్థితిని తెలుసుకొని వారికి తమవంతు సహాయంగా ఏదైనా చేయాలనే తలంపుతో ఎస్.కోట మండలం కొట్టాం గ్రామానికి చెందిన యువకులు గ్రామంలో ప్రజల నుంచి రూ.40 వేల మొత్తాన్ని విరాళాలుగా సేకరించి శనివారం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్‌కు కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. గ్రామానికి చెందిన గొరపల్లి ఈశ్వరరావు, వేచలపు మహేష్, తగరంపూడి సన్యాసిరావు, గుర్రపు శ్రీనివాసరావు ఒక జట్టుగా ఏర్పడి గ్రామంలో వరద బాధితుల సహాయార్థం విరాళాలు గ్రామస్థుల నుంచి సేకరించారు. సేకరించగా వచ్చిన మొత్తాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కు అందించారు. వరద బాధితుల సహాయంకోసం వారు చూపిన చొరవను జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అభినందించారు.

# పేదోడికి కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ ధ్యేయం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పేదోడికి కడుపునిండా అన్నం పెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని శాసన సభ్యులు బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తో కలిసి శాసన సభ్యులు విజయచంద్ర పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా విజయచంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 6 పథకాల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అన్న క్యాంటీన్ లను రాష్ట్ర వ్యాప్తంగా పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని,

ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు. విలువలతో కూడిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, అహర్నిశలు ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని పేర్కొన్నారు.

# పేదలకు మంచి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పేదలకు మంచి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే విజయ చంద్ర అన్నారు పార్వతీపురం పట్టణం కొత్తవలస ఏడవ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఆయన హాజరయ్యారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల వరదలు వస్తే విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రులు కలెక్టర్లు, పోలీస్ ఆఫీసర్లు, ఎమ్మెల్యేలు ఇంటింటికి వెళ్లి బాధితులను పరామర్శించారు అన్నారు. ఎటువంటి కష్టాలు ఉన్నాయి అని స్వయంగా తెలుసుకుని పరిష్కరించారంటే మంచి మనసు ఉండబట్టే సాధ్యమైందని అందుకే ఇది మంచి ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి మంచి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నందున అందరికీ మంచి జరుగుతుందని విజన్ 2027 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమానికి మున్సిపాల్ కమిషనర్ శ్రీనివాసరావు,బిజెపి నాయకులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బార్నాల సీతారం, కౌన్సిలర్స్ కోరాడ నారాయణరావు బడే గౌరు నాయుడు, కోలా మధు, మధు, మజ్జి వెంకటేష్, మరియు టిడిపి ,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ లక్ష్మి గణపతి హెూమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని కస్పావీధి శ్రీ లక్ష్మి గణపతి వినాయక మహెూత్సవంలో మాజీ కౌన్సిలర్ కోటిపల్లి జేజి బాబు శ్రీదేవి, కోటిపల్లి శ్రీను సంతోష్ దంపతులు ఆధ్వర్యంలో చవితి తిది శనివారం సందర్భంగా వినాయక మండపం వద్ద శ్రీలక్ష్మి గణపతి హెూమం ఘనంగా జరిగింది. ఈ హెూమలో పూర్ణాహుతి లో పాల్గొన్న జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రిసు అప్పలాచారి, మల్లిబాబు పాల్గొన్నారు.

# సాగరతీర స్వచ్ఛత- స్వచ్ఛతా ర్యాలీ కార్యక్రమంలో ఇగ్నో



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ అభియాన్ పథకంలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని భారత ప్రభుత్వం తలపెట్టిన "స్వచ్ఛతా హి సేవ" (స్వచ్ఛతయే సేవ) కార్యక్రమంలో భాగంగా ఇగ్నో విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం ఈరోజు అనగా 21.09.2024 న స్థానిక బీచ్ రోడ్ లో స్వచ్ఛత ర్యాలీ తో పాటు బీచ్ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఇగ్నో సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డా. గోనిపాటి ధర్మారావు అధ్యక్షత వహించారు. ఇగ్నో అధ్యయన కేంద్రం, ఐఏఎస్ఈ, విశాఖపట్నం ప్రధానాచార్యులు డా. డి. నాగరాజుకుమారి ఆధ్వర్యంలో బిఇడి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ముందుగా స్వచ్ఛతా ర్యాలీ బీచ్ రోడ్ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభించి వైఎంసియే కూడలి వరకూ సాగింది. తదనంతరం బీచ్ లోని ఒక భాగాన్ని విద్యార్థులు, ఇగ్నో అధికార్లు, కళాశాల అధ్యాపక బృందం అందరూ కలిసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల శుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, దేశ శుభ్రతే దేశ పురోగతికి బాటలు వేస్తుందని వక్తలు అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇగ్నో ఉప సంచాలకులు డా. ఇ. కృష్ణారావు, విభాగాధికారి వి.వి పతిరావునాయుడు, ఐఏఎస్ఈ అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# పెసా గ్రామసభ ఎన్నికల్లో యువత భాగస్వామ్యం: ఐటిడిఏ పీవో అభిషేక్



**పాడేరు:** గ్రామస్థాయి యువతను ప్రోత్సహించేందుకు, నేచర్ క్రియాశీల స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఎస్. వికాస్ బాలరాజు, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అభిషేక్‌ను కలిశారు. సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 8 వరకు జరగనున్న పెసా గ్రామసభ ఎన్నికల్లో యువతకు నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణల నిర్వహణకు వారి సంస్థ కట్టుబడింది.

అభిషేక్ ఈ సందర్భంగా, యువతను నాయకులుగా ఎన్నిక చేయడం ద్వారా గిరిజన గ్రామాల్లో అభివృద్ధి మిన్నతగలదని తెలిపారు. ఆయన, యువతను బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాలు అవసరమని, మండల అభివృద్ధి అధికారులతో సమన్వయం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పీవో అభిషేక్ పెసా గ్రామసభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. నేచర్ సంస్థ సిబ్బంది సుభాష్, గౌరీ శంకర్ పట్నాయక్, పద్మ, శాంతి, శైలజ, రవి, అద్దు, కృష్ణ మేరువ ప్రసాద్ హాజరయ్యారు.

ఈ కార్యక్రమం ద్వారా యువతను చైతన్యవంతులుగా మారుస్తూ, వారు తమ ప్రాతినిధ్యాన్ని పొందేందుకు అవకాశం కల్పించడం ద్వారా సమాజంలో ప్రాముఖ్యత సృష్టించనుంది.

# డైట్ కళాశాల లో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు



**అనకాపల్లి,** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ (అటానమస్) నందు అభ్యుదయ పితామహుడు గురజాడ వెంకట అప్పారావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అప్పారావు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠ రావు మాట్లాడుతూ గురజాడ అప్పారావు గారి యొక్క విశిష్ట తను తెలియ చేస్తూ, "దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులు లోయ్" అను నినాదమును గుర్తు చేసారు. అతను చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. అతను ప్రజలందరికీ అర్థమయ్యే వాడుక భాషలో రచనలు చేసారు. వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది అని తెలియజేసారు. ఈ సందర్భముగా విద్యార్థులకు కవిత, సాహిత్యం, పోటీ లను నిర్వహించడం జరిగినది. ఈ పోటీ లలో విద్యార్థులు విరివిగా పాల్గొని బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల వివిధ విభాగధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్



**విజయనగరం:** జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.రాజశేఖర్‌ను, జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

# బ్రాహ్మణ అర్చక సంక్షేమ సేవా సంఘం వరద బాధితులకు లక్ష 116 రూపాయలు విరాళం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** విజయవాడలో జరిగిన వరద బాధితులకు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ అర్చక పురోహిత సంక్షేమ సేవా సంఘం 465/2024 తరపున ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆంధ్రప్రదేశ్ అమరావతి సచివాలయం రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య సమక్షంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీ కలిసి సంఘం తరపున ఆర్థిక సహాయం 100116/- చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు దూర్వాసుల రామశాస్త్రి, రాష్ట్ర సెక్రటరీ మూలుగు కిరణ్ కుమార్ , రాష్ట్ర అధికార ప్రతినిధి పెంట శేషు బాబు శర్మ, రాష్ట్ర కోశాధికారి దంతుర్తి లక్ష్మి కృష్ణ కళ్యాణ్ శర్మ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు న్యాసావర్జుల ప్రశాంత్ శర్మ ,జాయింట్ సెక్రెటరీ దూర్వాసుల సాయి సందీప్, విశాఖ ఉమ్మడి జిల్లా మీడియా కోఆర్డినేటర్ దంతుర్తి కాశీ విశ్వనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సాంత్వన పరిష్కారాలు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో కళాజాత ప్రదర్శన



**పాడేరు:** అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, నేచర్ స్వచ్ఛంద సంస్థతో కలిసి కళాజాత ప్రదర్శనకు ప్రణాళిక రూపొందించారు. ఈ సమావేశంలో అనంతగిరి, అరకు, డుంబ్రిగూడ, హుకుంపేట, ముంచంగిపుట్టు, పెదబయలు మరియు పాడేరు 7 మండలాల్లో బాల్యవివాహాలు అరికట్టడం, హెూమ్ డెలివరీలు జరగకుండా చూడడం, పౌష్టికాహారం తీసుకోవడం పై అవగాహన కల్పించడం, ప్లాస్టిక్ నివారణ, మరియు సంతల్లో నాశిరకపు వస్తువుల వినియోగం పై అవగాహన ఏర్పరచడం వంటి అంశాలను చర్చించారు.

బాల్యవివాహాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నేచర్ డైరెక్టర్ ఎస్. వికాస్ బాలరాజు మరియు వారి సిబ్బంది గౌరీ శంకర్ పట్నాయక్, సుభాష్, రవి, అద్దు, శాంతి, శైలజ, పద్మ, కృష్ణ, మరియు ప్రసాద్ పాల్గొన్నారు.

# మంచి ప్రభుత్వం కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): వంద రోజుల్లో ఎల్లవరం గ్రామానికి రూ. 2.81 కోట్లు నిధులు మంజూరు చేశాం, ఈ ఐదేళ్లలో నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా, అని సభాపతి అయ్యన్నపాత్రుడు తెలిపారు.

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గొలుగొండ మండలం, ఎల్లవరంలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ఆయన వివరించారు.

దీపావళి నుంచి ఉచితంగా మూడు సిలిండర్లు పంపిణీ చేయనున్నారు అని అన్నారు . గత ప్రభుత్వం హయాంలో పంచాయతీకి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, కానీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలపై ఎల్లవరం పంచాయతీకి రూ. 7 లక్షలు మంజూరు చేశారని అన్నారు.

"ఎల్లవరం గ్రామం నాకు మెజారిటీ ఇచ్చింది, వారికి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత నాదే," అని అయ్యన్నపాత్రుడు అన్నారు.

కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ కార్యక్రమం చేపట్టాలన్నా కొంత సమయం పడుతుందని, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకెళ్లి ఖజానా ఖాళీగా అప్పజెప్పిందని ఆయన ఆరోపించారు.

"16,437 ఉద్యోగాల కోసం మెగా డిఎస్‌సి ప్రకటించాం. పెన్షన్లు పెంచి, సచివాలయ ఉద్యోగుల ద్వారా ఒక్క రోజులోనే పంపిణీ చేస్తున్నాము . నర్సీపట్నం ఆస్పత్రులకు వచ్చే రోగులకు తక్కువ ధరలో భోజనం అందించేందుకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశాం అని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి, భూముల జోలికి ఎవరూ రాకుండా చర్యలు తీసుకున్నాం అన్నారు . ఉద్యోగస్తులకు ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు వేస్తున్నాం," అని అయన వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో జై రామ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అడిగిర్ల నాని బాబు, కే ఎల్లవరం సర్పంచ్ రాంబాబు, నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# వాసు పల్లి గణేష్‌పై కార్పొరేటర్ సాధిక్ బాణాలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ దక్షిణ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే వాసు పల్లి గణేష్ కుమార్ వ్యాఖ్యలు గర్హనీయం అని జనసేన ఉత్తరాంధ్ర కో కన్వీనర్ , జనసేన కార్పొరేటర్ మహమ్మద్ సాధిక్ పేర్కొన్నారు.

సీతంపేట దరి రాజేంద్ర నగర్ లో గల జనసేన నగర పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని అన్ని పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహణకు గానూ గిన్నిస్ బుక్ ప్రపంచ రికార్డు నమోదు చేశారు అన్నారు. వాసు పల్లి గణేష్ కుమార్ టీడీపీ, జన సేన పార్టీ లో చేరడానికి పైరవీలు చేస్తున్నారు. ఈ ప్రయత్నాలు విఫల మయ్యి జగన్, వై వి సుబ్బా రెడ్డి మీద పొగడ్తలు డ్రామా ఆడుతున్నారు. గత ఎన్నికల్లో నాలుగో వంతు ఓట్లు కూడా రాలేదు. సిఎం చంద్ర బాబు నాయుడు ఈ వయసులో కూడా కష్టపడి పని చేస్తున్నారు అని కొనియాడారు. వాసు పల్లి కి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి ఇంటికి పంపించారు. ప్రభుత్వ మానసిక ఆస్పత్రిలో తనిఖీలు చేసుకోవాలి అని హితవు పలికారు. ఎమ్మెల్యే గా వున్నపుడు చేసిన అక్రమాలు బయటకు వస్తాయి, చర్యలకు సిద్ధంగా ఉండాలి. వాసు పల్లి గతంలో హౌసింగ్ స్కాం చేశారు అని ఆరోపించారు. వాసు పల్లి కి కూటమి పార్టీలో ప్రవేశం లేదు అని ఆయన స్పష్టం చేశారు. వైసిపి త్వరలో మునిగిపోయే పార్టీ అన్నారు. వైసిపి నేతలు నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలి అని కోరారు. టీటీడీ లడ్డూ గురించి ల్యాబ్ ఇచ్చిన రిపోర్ట్ లో జంతు కొవ్వు వుంది అని వుండడం విచారకరం అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బ తిన్నాయి అన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పు ల్లో ముంచేసారు. తెలంగాణ, కర్ణాటక ఇబ్బందులు దృష్టిలో వుంచుకుని ఉచిత బస్సు హామీ అమలు కానుంది అని స్పష్టం చేశారు.

మీడియా సమావేశంలో సూరాడ తాతా రావు, మీసాల వెంకట్ రావు, మోడి శెట్టి రమణ, మోతి పాల్గొన్నారు.

# స్వచ్ఛత హీ సేవ - 2024 కార్యక్రమంలో జిల్లా పోలీసులు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్వచ్ఛత హీ సేవ - 2024 కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయ పరిసరాల్లో జిల్లా ఎస్పీ ఎం.దీపక పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. అలాగే జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లలో పరిశుభ్రత నిర్వహించిన జిల్లా పోలీసులు.శనివారం ఉదయం స్వచ్ఛత హీ సేవ సమైక్యతా కార్యక్రమాన్ని ప్రారంభించి, జిల్లా ఎస్పీ కార్యాలయ పరిసరాల్లోని చెత్తను తొలగించి అధికారులు మరియు సిబ్బంది అందరిలో స్ఫూర్తిని నింపారు. పిచ్చి మొక్కలు, గడ్డి, ప్లాస్టిక్ కవర్లు, తొలగించి చెత్తను తొట్టెలో వేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వల్ల మానసిక ప్రశాంతత, ఆరోగ్యంగా ఉంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రతి నెలలో ఒక రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిద్దామని అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, డీఎస్పీలు పి.నాగేశ్వరరావు, ఏవో బి.శారద, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యారావు, వినోద్ బాబు, సతీష్, ఎస్సై ఆదినారాయణ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్‌చే ఉచిత కంటి వైద్యం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శంకర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో, రౌండ్ టేబుల్ ఇండియా, శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో, ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 200 మంది హాజరయ్యారు, వారిలో కంటి ఆపరేషన్ల నిమిత్తం 30 మంది కంటి ఆపరేషన్లకు ఎన్నికయ్యారు. వాల్తేరు రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ వారు ఎ.వి.ఎన్. కాలేజ్ సమీపంలో లెప్రసీ ప్రేమ సమాజంలో 9 మంది వృద్ధులకు, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలను అందించారు. ఈ వైద్య శిబిరంలో వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. సి.ఎం.ఎ. జహీర్ అహ్మద్ గారు పాల్గొని, వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివేకానంద సంస్థ వారు ప్రతి 3 నెలలకు ఒకసారి ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని, అందరూ ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ వైద్య శిబిరం లో డాక్టర్. శశి శంకర్, opton's వివేక్ , చిన్న అమ్ములు, కల్పన మరియు సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు అప్పలకొండ, పైడిరాజు, మరియు ఉమాదేవి, కనకమహాలక్ష్మి, సంస్థ కో-ఆర్డినేటర్ వై.రాజు పాల్గొన్నారు.

# మహా ప్రసాదంపై దంతులూరి ఆవేదన

## ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి ఇది తగునా



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దేవుడు ప్రసాదంపైనా రాజకీయం చేయడం చంద్రబాబుకే చెల్లిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరు దిలీప్ కుమార్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి అయ్యేవరకు ఈ విషయాన్ని ఎందుకు బయట పెట్టలేదని ఇప్పుడు మాత్రమే ఎందుకు ప్రకటించారని ఆయన నిలదీశారు. తుమ్మపాలలో శని వారం ఆయన స్వగృహంలో మాట్లా డారు. ఎప్పుడైనా ప్రభుత్వంలో ఉన్న వారు ఆరోపణ చేయడం అనేది ఇప్పుడే చూస్తున్నామని అది నిజమని తేలితే కేంద్రంలోని రాష్ట్రంలోని అధికా రంలో ఉన్నది కూటమే కాబట్టి విచా రణకు ఎందుకు ఆదేశించడం లేదని నిలదీశారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఎంతో విశిష్టత కలిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని రాజకీయంగా వాడుకోవడం ఎంత వరకు తగును అన్నారు. హిందువుల మనోభావాలను, వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం, టీటీడీ విశిష్టతను కాపాడాల్సిన వ్యక్తే తప్పుడు ప్రచారం చేస్తూ ఆంధ్ర రాష్ట్రానికి అవమానాన్ని తెచ్చిపెడుతున్నారన్నారు. హిందువుల మనోభావాలను కాపాడాల్సిన వ్యక్తి దెబ్బతీసేలా చంద్రబాబు ప్రవర్తిస్తున్నా రన్నారు. వాస్తవానికి తిరుపతి లడ్డూలో నాణ్యత లోపించినా, చంద్రబాబు చెబుతున్నట్టు కొవ్వు కలిపిన ఆ విషయం తొలిత తెలియజేయాల్సింది తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అని కానీ తెలుగుదేశం కార్యాలయం నుంచి ఎందుకు ప్రకటన విడుదల చేశారని నిలదీశారు. కావాలనే కూటమి పాలనపై జరుగుతున్న చర్చను పక్కదారి పట్టించాలనే ఉద్దేశంతోనే ఈ తప్పుడు ప్రచారాన్ని తెరపైకి తీసుకొచ్చారని లిదిలీప్ గారులి ఆరోపించారు. స్వామివారి ప్రసాదంలో అపచారం జరిగితే న్యాయ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని ఆయన ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, ప్రధానమంత్రికి ఈ విషయంపై లేఖ రాస్తానని న్యాయవిచారణ చేయాలని కోరతానని చెబుతుంటే అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి మాత్రం ఆదిశగా ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. కావాలనే వైయస్సార్ కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేసి పబ్బం గడుపుకోవాలని చంద్రబాబు చూస్తున్నారన్నారు. వెంకటేశ్వర స్వామి దగ్గర తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని న్యాయ విచారణ చేపట్టి బాధ్యులను శిక్షిం చాలని ఆ దిశగా చర్యలు తీసుకొని టీటీడీ విశిష్టతను హిందువుల మనో భావాలను కాపాడాలని కోరారు.

# సింహాచలంలో వినాయక చవితి ఉత్సవాల సందడి



సింహాచలం, (విశాఖ సమాచారమ్): అన్నదానం పరమ పవిత్రమని అంతటి దానాన్ని మించిన మరో దానం లేదని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు అన్నారు. శనివారం ఇక్కడ ఆయిల్ మిల్ ప్రాంతంలో శ్రీ గణేష్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని శ్రీనుబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గడచిన 40 ఏళ్ళుగా ఇక్కడ వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నా మన్నారు. ఈ ఏడాది 2000 మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే వినాయక నిమజ్జనం మహోత్సవాన్ని అత్యంత వైభవంగా జరిపిస్తున్నట్లు చెప్పారు...అలాగే శ్రీనివాస యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని శ్రీనుబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వీటితోపాటు పోస్ట్ ఆఫీస్ వీధి, విజినిగిరిపాలెం తదితరప్రాంతాల్లో అన్న సమారాధనలు శ్రీనుబాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో తొలుత వినాయకుల విగ్రహాలు ను శ్రీను బాబు దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అన్నదానముకు రూ 85 విరాళం**

శ్రీ గణేష్ యువజన సేవాసంఘంకు రూ 50 వేల రూపాయలు, శ్రీనివాస యూత్ ఫ్రెండ్స్ కి రూ. 20,000, మిగిలిన అసోసియేషన్లకు మరో 35,000 విరాళాలు శ్రీనుబాబు దంపతులు అంద చేసారు.

# 79 వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



పరవాడ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79 వ వార్డు పరిధి లంకెలపాలెం, గొల్లపేట పరిధి శ్రీరామ నగర్ సచివాలయల్లో శనివారం నిర్వహించిన"ఇది మంచి ప్రభుత్వం"కార్యక్రమంలో 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి తిరిగి వారికి కార్యక్రమాలు చెబుతూ కరపత్రాలు పంచడం, గోడకు స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నాయకులు సచివాల సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకుఅండగా నిరుస్తూ మెగా డీఎస్సీ 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం జరుగుతుందని, ఇచ్చిన మాట ప్రకారము పెన్షన్ 3000 నుంచి 4000 పెంచుతూ బకాయి 3000 ఇస్తూ ప్రతినెల 1వ తారీఖున పెన్షనర్లకు పెన్షన్ అందిస్తున్నామని అన్నారు. అలాగే ప్రతినెల ఉద్యోగస్తులకు 1వ తారీఖున జీతాలు అందేటట్లు చర్య తీసుకోవడం. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఐదు రూపాయలకే భోజనం అన్నా కాంటీన్ లు ప్రారంభించడం, ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిల్ డీడ్ యాక్ట్ రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారు. అమరావతి విజయవాడ తుఫాను బాధితులకు నిద్రాహారాలు మాని, తండ్రిలా కాపాడుకున్న వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు , కావున అందరూ ఈ యొక్క కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లి ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత కూటమి నాయకులపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 85,79 వార్డుల కలయికతో ఉన్న శ్రీరామ్ నగర్ సచివాలయ పరిధి లో స్థానిక కార్పొరేటర్లు ఇళ్లపు వరలక్ష్మి, రౌతు శ్రీనివాసు, జనసేన నాయకులు, గవర సోమశేఖరు, దాసరి తాతారావు, ఎర్ర కోటేశ్వరరావు, దాసరి రామారావు, చలప రెడ్డ రామారావు, అర్జును, రౌతు మూర్తి, బోండారమణ, గంజి రాజు, చందర్రావు, గన్రెడ్డి రామారావు, గుర్రం రాజు, దాసరి సత్తిబాబు, అప్పికొండ నర్సింగరావు, అప్పికొండకృష్ణ, పి .మూర్తి అప్పలనాయుడు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డైట్ కళాశాలలో అవగాహన సదస్సు




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక అనకాపల్లి లో ప్రముఖ కళాశాల దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ (అటానమస్) నందు 21 .09. 2024 న బి.టెక్. నాల్గవ సంవత్సరం విద్యార్థుల తల్లి తండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రతీ విద్యార్థి యొక్క తల్లి తండ్రులు, తమ పిల్లల యెడల భాద్యత వహించాలని, వారి భవిష్యత్తు కొరకు ఉన్నతం గా అలోచించి వారి అవసరాలకు తగ్గట్టుగా శ్రద్ధ చూపాలని, ఎప్పటికప్పుడు పిల్లలను పర్యవేక్షిస్తూ ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఈ ఆధునిక ప్రపంచం లో ఉద్యోగాలలో పోటీతత్త్వం ఎంతో పెరిగిందని దానికి తగ్గట్టు గా విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించాలని చెప్పారు. భవిష్యత్తు లో సంవత్సరానికి 30 నుండి 65 లక్షల ప్యాకేజీలు ఇచ్చే కంపెనీలను డైట్ కళాశాల తీసుకువస్తుందని, దానికి విద్యార్థులు ఎంతో కష్టపడాలని, మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు ఇతర సంబంధిత నైపుణ్యాలను కనబర్చాలని సూచించారు.

బి.టెక్. నాల్గవ సంవత్సరం చదువుతున్న ప్రతి విద్యార్థి గేట్ పరీక్ష రాయాలని, ఉన్నతమైన విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల నుంచి, అకాడమిక్ టాపర్లకు 25 గ్రాముల విలువైన వెండి పతకాలను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. ఆర్. వైకుంఠ రావు మాట్లాడుతూ కళాశాల సాధించిన పలు విజయాలను పంచుకుంటూ ముున్ముందు తమ విద్యార్థులు సాధించబోయే విజయాలకు పూల బాట వేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొని, విద్యార్థుల అకాడమిక్ ప్రోగ్రెస్ రిపోర్టులను తల్లి తండ్రులకు అందజేశారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.